విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తం

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి పెదకల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మూడు స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని పెద్దకల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీరామ్ సాయి తెలిపారు ఆదివారం మండల కేంద్రమైన మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రావి దుర్గావాణి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ శాఖల గురించి వివరించారు ప్రధానంగా వైద్య శాఖ గురించి డాక్టర్ శ్రీరామ్ సాయి మాట్లాడుతూ మండలంలో మూడు పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని మందులు ఇచ్చామని ఇబ్బందులు ఏమీ లేవని బాగానే ఉన్నారని తెలిపారు రక్త పరీక్షలు మచిలీపట్నంలో చేపించామని తెలిపారు ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఇది అంటూ వ్యాధి కాదని పురుగు కొడితే వస్తుందని తెలిపారు జ్వరంతో బాధపడే వాళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని తెలిపారు గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. శరీరంపై నల్ల మచ్చ కనిపించిన జ్వరం వచ్చినట్లు అయితే అది స్క్రబ్ టైఫస్ నిర్ధారించుకోవచ్చని తెలిపారు. అలాగే పెద్ద కల్లేపల్లి పీహెచ్సీ పరిధిలో రెండు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు కు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు వెంకటాపురం మరియు పెద్దప్రోలు గ్రామాలలో ఈ ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించేందుకు నిధులు మంజూరు కాగా స్థల సమస్య పరిష్కారం కాలేదు అన్నారు రెవెన్యూ వాళ్ల స్థలం అప్పగించితే ఉప కేంద్రాలు నిర్మిస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదివారం మంగళవారంలో మోపిదేవి బైపాస్ మీదగా నడుపుతున్నారని దీనితో ముసలి ముతక ఇబ్బందులు పడుతున్నారని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులు దాదాపు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తుందని లేదంటే ఆటో వాళ్ళకు 50 రూపాయలు ఇచ్చి ఎక్కి వెళ్లాల్సి వస్తుందని పలువురు సర్పంచులు ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు అలాకాకుండా బస్టాండ్ వరకు బస్సులు నడపాలని కోరారు. ఆదివారం మండల పరిషత్తు సమావేశం పెట్టడంతో సమావేశానికి నాలుగు శాఖల అధికారులు గైహాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి, వైస్ ఎంపీపీలు నడకుదుటి జననీ కుమారి, కడవకొల్లు సీతారామాంజనేయులు, సూపరింటెంట్ పాండురంగారావు, మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సద్గుణరావుకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాజ శివారు కళాయిగుంటలో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ సభ్యుడు మోదుగుమూడి సద్గుణరావును ఎమ్మెల్యే కుమార్ రాజా శనివారం రాత్రి పరామర్శించి కుటుంబ సభ్యులతో కొంతసేపు గడిపి సద్గుణరావు ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా సద్గుణరావును సీపీఐ కృష్ణాజిల్లా సహాయకార్యదర్శిఅడ్డాడ ప్రసాదు బాబు, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు పరామర్శించారు.

వంగవీటి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్థానిక వలందపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగ విగ్రహాన్ని రంగ కుమార్తె ఆశాకిరణ్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆశాకిరణ్ నగరంలో ఉన్న ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు, కుల సంఘ నాయకులు, మచిలీపట్నం డిప్యూటీ మేయర్ శీలం భారతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాజ గ్రామంలో శనివారం రాత్రి పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులువర్లకుమార్ రాజా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు తో కలసి బాధితులకు ముఖ్యమంత్రిసహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. చిట్టిబొమ్మ దశరథ రామయ్యకు రూ.40 వేల చెక్కును చందోలుకోటేశ్వరరావుకు రూ.20,254 చెక్కును వారి ఇండ్లవద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతా నారాయణరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వంతెన మరమ్మతులు పూర్తి:సజ్జా

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని దోసపాడు- పాములపాడు మధ్య జొన్నపాడు కాలవపై వంతెన ఇటీవల కూలిపోయిన విషయం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకెళ్లిన అతి త్వరలో తాత్కాలికంగా తూములు పెట్టి దారి మార్గమునకు సుగమం చేసినట్లు టీడిపి సీనియర్ నేత సజ్జా శివకుమార్ ఆదివారం అన్నారు. పామర్రు ఎమ్మెల్యే చొరవతో అతి త్వరలో ప్రభుత్వ నిధులు వెచ్చించి పూర్తిస్థాయిలో పక్కాగా వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వంతెన నిర్మించడం ద్వారా పాములపాడు, రావులపాడు, దూళ్ల గూడెం గ్రామాల విద్యార్థులు దోసపాడు ఉన్నత పాఠశాలకు, అలాగే ఆయా గ్రామాల ప్రజలు దోసపాడు రైల్వే స్టేషన్ కి వెళ్లటానికి, రైతులు దోసపాడు రైస్ మిల్ కు ధాన్యం రవాణా చేయడానికి, రైతులు పొలాలకు వెళ్ళటానికి రావడానికి ఎంతో ఉపయోగమని సజ్జా వివరించారు.

ఆలయాల్లో 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర -పమిడిముక్కల: మంటాడలోని శ్రీ అలివేలు మంగమ్మ పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఇ.ఓ.ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహింస్తారని తెలిపారు.కాగ విష్ణుమూర్తి ఉన్న దేవాలయాలలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తారని ఆలయాధికారులు తెలిపారు

వాసవీక్లబ్ వైద్యశిబిరాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచిత నేత్ర పరీక్షా శిబిరంలో డాక్టర్ మోహనరావు 69మంది రోగులను పరీక్షించి 27 మం దికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి 15, 16 తేదీల్లో విజయవాడ అమరావతి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నారు. అమరావతి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వేణుచే రెటీనోపతి వైద్యశిబిరాన్ని నిర్వహించి బీపీ, షుగరు వ్యాధితో బాధపడుతున్న 49మందికి కంటి నరముల బలహీనతలు పరీక్షించారు. వాసవీక్లబ్ కార్యదర్శి గోళ్ల వెంకటరత్నం, కోశాధికారి జూపూడి కిరణ్, జ్యోతి, వరదా రాజశేఖర్, యండూరి లక్ష్మీప్రసాద్, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావు, మలిశెట్టి చెంచురామ ఎలు, రాధాకృష్ణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో డీడీలు గల్లంతు?

-ముగ్గురు కమిషనర్లు ఇద్దరు సిబ్బందికి చార్జ్ మెమోలు - కొనసాగుతున్న విచారణ

-అదృశ్యమైన డీడీలు - ఆందోళనలో టిడ్కో లబ్ధిదారులు

విశాలాంధ్ర, ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కు ఇద్దరు కమిషనర్లు వేరువేరుగా నివేదిక సమర్పించి పొంతనలేని నివేదికలతో లోకాయుక్తను తప్పుదోవ పట్టించినందుకు గాను పలువురు మున్సిపల్ మాజీ కమిషనర్లకు మున్సిపల్ శాఖ మెమోలు జారీ చేసినట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త యుఎఫ్ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉయ్యూరు మున్సిపాలిటీలో టిడ్కో లబ్ధిదారుల డీడీల గల్లంతుపై నలుగురు కమిషనర్లపై ఛార్జ్‌మెమోలు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ మెమోవోలు జారీ చేసినట్లు తెలిపారు. వేలాది రూపాయలకు సంబంధించిన లబ్ధిదారులు సమర్పించిన డీడీలు విషయంలో మున్సిపల్ కమిషనర్లు వేరువేరు నివేదిక ఇవ్వడం ఆ నివేదికలు ఆయా బ్యాంకు శాఖల నివేదికలకు సరి చూపకపోవడం వివాదాస్పదమైందని పేర్కొన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటి పరిధిలో ఏడు సంవత్సరాల క్రితం టిడ్కో ఇళ్ల కోసం ఉయ్యూరు పట్టణానికి చెందిన లబ్దిదారుల కట్టిన డీడీలు గల్లంతైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ఈ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉయ్యూరు మున్సిపాలిటీ ముగ్గురు పూర్వ కమిషనర్లు, ఒక మేనేజర్, ఒక సీనియర్ అసిస్టెంట్‌కు మున్సిపాలిటీ ముఖ్య కార్యదర్శి.ఎస్.సురేష్‌కుమార్ ఛార్జ్ మోమోలను జారీ చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ జీవో ఆర్.టి.నెం.81, 82, 83, 85, 87లను జారీ చేసిందని. కమిషనర్లు సి.హెచ్.సత్యన్నారాయణ, టి. రామ్‌కుమార్, బి.వి.ఎస్. శేఖరరావు, మేనేజర్ శేషఫణి, సీనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వరరావులపై ఛార్జ్ మోమోలు జారీ అయ్యాయని పేర్కొన్నారు. జంపాన శ్రీనివాసగౌడ్ ఫిర్యాదు మేరకు రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తి పి.లక్ష్మణరెడ్డికి 2020లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి నివేదిక సమర్పించిన మీదట, టిడ్కో ఇళ్ల నిమిత్తం లబ్ధిదారులు కట్టిన డీడీలు గల్లంతైన దృష్ట్యా ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఛార్జ్ మోమోలు జారీ చేశారని తెలిపారు. విచారణలో ఉన్న అధికారుల ఉద్యోగులు ప్రస్తుతం సి.హెచ్.సత్యన్నారాయణ, సాలూరు మున్సిపాలిటీలో కమీషనర్‌గా, తణుకు మున్సిపాలిటీలో టి.రామ్‌కుమార్ కమీషనర్‌గా, ఎర్రగుంట మున్సిపాలిటీలో ఇంచార్జ్ కమిషనర్‌గా శేష ఫణి విధులు నిర్వహిస్తున్నారు. కమిషనర్ వి.వి.ఎస్ శేఖరరావు ఉద్యోగ విరమణ చేసి సీనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వరరావు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో విధులు నిర్వహించారు. కాగా ఈకేసును లోకాయుక్త న్యాయమూర్తి పి.రజని విచారణ చేస్తున్నారని వివరించారు.

ముగిసిన పైడమ్మతల్లి జాతర

విశాలాంధ్ర-పెడన : పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఆదివారం తో ఘనంగా ముగిసాయి. కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా వారసురాలు వంగవీటి ఆశా కిరణ్ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఏవో గోవాడ వెంకటకృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు వంగవీటి ఆశా కిరణ్ ని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. శిడి బొమ్మల ఊరేగింపు కోలాహలంగా జరిగింది. డప్పు తీన్మార్, వాయిద్యాలు, హుషారైన పాటలతో సాగిన ఈ ఊరేగింపు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.1989-90 బ్యాచ్ భట్ల. జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా శిడి బొమ్మను ఊరేగించారు. 11వ రోజు ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో పోటెత్తింది. ఈవో వెంకటకృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం ఆలయంలో అమ్మవారిని ఉయ్యాల సేవ నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. సీఐ కె నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పెడన ఎస్సై గంట్ల. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్సవ ప్రాంగణంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీనియర్ జర్నలిస్ట్ దుగ్గిరాల ప్రభాకర్ మృతి

దుగ్గిరాల ప్రభాకర్ ఫైల్

విశాలాంధ్ర-గుడివాడ : సిటీ కేబుల్ ప్రభాకర్‌గా వివిధ వర్గాలకు ఆయన సుపరిచితులు, సీనియర్ జర్నలిస్ట్ దుగ్గిరాల ప్రభాకర్ (65),ఆదివారం ఉదయం మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో విజయవాడలోని ఆసుపత్రిలో ప్రభాకర్ చికిత్స చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో చికిత్స చేయించుకుంటూ ఆసుపత్రిలోనే మరణించారు. స్థానిక జగన్నాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన రోడ్డులోని ఆయన స్వగృహంలో ప్రభాకర్ మృతదేహానికి జర్నలిస్టులు, పట్టణ ప్రముఖులు, ఇంత రాజకీయ పార్టీల నాయకులు నివాళులు అర్పించారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. సుదీర్ఘకాలం సిటీ కేబుల్ ఛానల్‌లో పనిచేయడంతో సిటీ కేబుల్ ప్రభాకర్‌గా ఆయన పేరు నిలిచిపోయింది. ఆయన అకాల మృతికి పాత్రికేయ సంఘాల నాయకులు గూడపాటి రాజు, అబ్దుల్ జెబివుల్ల, చాట్రగడ్డ విజయ్, పాత శ్యామ్, మాగంటి వెంకటేశ్వరరావు, మన్నే మహంతి ముఖర్జీ, వీర్ల శ్రీరామ్ యాదవ్, మత్తి శ్రీకాంత్, తదితర నేతలు ప్రగాఢ సంతాపం తెలిపారు.

అథ్లెటిక్స్‌లో నాగమల్లేశ్వరరావు పతకాలు

విశాలాంధ్ర - చల్లపల్లి : ఏడవ ఏపీ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో 40-45 ఏళ్ల విభాగం లో కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామానికి చెందిన మురాల నాగమల్లేశ్వరరావు బంగారు పతకం కైవసం చేసుకున్నారు. మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన పోటీల్లో ఐదు కిలోమీటర్ల పరుగుపందెం విభాగం, 1500 మీటర్ల పరుగు విభాగంలో బంగారు పతకాలు సాధించగా, 110 హర్డిల్స్ విభాగంలో వెండి పతకం సాధించి సతా చాటారు. విశాఖపట్నంలో హెడ్కానిస్టేబుల్గా పనిచేస్తున్న నాగమల్లేశ్వరరావు ఆ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వక్కలగడ్డ గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరరావు బంగారు పతకాలు సాధించటం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు.

ముగిసిన నృత్య శిక్షణ తరగతులు

విశాలాంధ్ర, కూచిపూడి : నాట్యక్షేత్రమైన కూచిపూడి లోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, డాక్టర్ వేదాంత వెంకట దుర్గా భవానిల ఆధ్వర్యంలో శుక్రవారం నుంచిమూడురోజులుగా కూచిపూడి నృత్యంలో నిర్వహించిన"నృత్య శిక్షణా తరగతులు"ఆదివారంతో ముగిశాయి. ఈ శిక్షణ తరగతులలో మోహన కళ్యాణి రాగంలో ఆదితాళంలో రామలింగ శాస్త్రి కొరియోగ్రఫీలో రూపొందించిన "సంగీత సామ్రాజ్య సంచారిణి", కూచిపూడి ప్రార్థన "అంబా పరాకు-దేవీ పరాకు", కూచిపూడి చరిత్ర-పరిక్రమణ"సిద్ధాంతంలపై శిక్షణ నిర్వహించారు. సంగీత శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని నిర్వహించారు. ముగింపు సందర్భంగా తాము అభ్యసించిన అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముగించే ముగింపు సభలో రెండు తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి తరలి వచ్చి శిక్షణ పొందిన 50 మంది విద్యార్ధిని విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. చక్రవర్తుల పవన్ కుమార్ (రాజమండ్రి), నిహారిక చౌదరి (హైదరాబాద్) ల సౌజన్యంతో నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు సభలో ఏఎంసీ చైర్మన్ దోనెపూడిశివరామయ్య, కూచిపూడి రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు కొండవీటి అమరబాలేశ్వరరావు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలకమండలి ఉపాధ్యక్షులు పసుమర్తి నారాయణమూర్తి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావునాట్య చార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ వేదాంతం పార్థసారథి అతిథులుగా పాల్గొన్నారు.

నేషనల్ రోలర్, హాకీ, స్కేటింగ్‌లో డా॥ కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 5, 14 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించిన 63వ నేషనల్ రోలర్, హాకీ, స్కేటింగ్ పోటీలలో డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారని స్కూల్ ప్రిన్సిపల్ ఎం.సత్యారామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతిలు తెలిపారు. ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులోని గౌతమ్ స్కూల్‌లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో పి.కారుణ్య, వి.చేతనకృష్ణ, బి.ప్రవర్షిణిరామరాజ్, బహుమతి సాధించినట్లు తెలిపారు.

సుశిక్షణలో భువనశ్రీ కూచిపూడి నాట్య అరంగేట్రం

విశాలాంధ్ర-విజయవాడ : ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార స్వీకర్త, ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు గురు చింతా రవి బాలకృష్ణ సుశిక్షణలో గోళ్ళ భువనశ్రీ కూచిపూడి నాట్యారంగేట్రం ఆమెకు నాట్యంపై శ్రద్ధ, భక్తి, కృషి గోచరమవుతూ సాగింది. ఆదివారం సాయంత్రం ఘంటసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై నాట్య అరంగేట్రం జరిగింది. పసి తనలో పాటలకు, పలు శబ్దాలకు లయాత్మకంగా భువనశ్రీ వేస్తున్న బుడిబుడి అడుగులను చూసి ముచ్చటపడి శాస్త్రీయ నాట్యం నేర్పిస్తే మంచి నర్తకి అవ్వవచ్చునని భావించి ఆమె తల్లిదండ్రులు గోళ్ళ శివ ప్రసాద్, గోళ్ళ శిరీషలు నాట్యాచార్యులు చింత రవి బాలకృష? దగ్గర నేర్పించగా పూర్తిస్థాయిలో ప్రదర్శన నిచ్చే స్థాయికి భువనశ్రీ పట్టుదలతో చేసిన కృషి ఫలించి గురు, తల్లిదండ్రుల ఆశీస్సులతో జరిగిన అరంగేట్రం ఆహూతుల అభినందనలందుకుంది. చింతా రవి బాలక్రిష? నృత్య దర్శకత్వం వహించి నట్టువాంగం చేయగా నేపథ్య సహకారం చిముదూరి సుధాశ్రీనివాస్ గానం చేశారు. మృదంగంతో పసుమర్తి హరినాథశాస్త్రి, వయోలిన్ తో పాలపర్తి ఆంజనేయులు, వేణువుతో ఎస్ కుమార్ బాబు నిండుగా సహకరించారు. భువనశ్రీ అరంగేట్రం నాటరాగంలో గణపతి స్తుతితో ప్రారంభమై వరుసగా అన్నమయ్య సంకీర్తన, క్షేత్రయ్య పదం, శివ స్తుతి, బృందావన సారంగ థిల్లాన అంశాలను పూర్తిస్థాయిలో లయకనుగుణంగా నర్తిస్తూ భావాన్ని చక్కగా అభినయిస్తూ ఆహూతుల కరతాళ ధ్వనులందుకుంది.

నాట్యాచార్యులకు సత్కారాలు...

భారతీయ సంస్కృతిలో గురువులను సత్కరించుకోవడం ఒక సదాచారం. ఆ క్రమంలో అదే వేదికపై యస్ కె ఖలీల్, దేవరకొండ నాగసాయి, రమణి సిద్ధి, ఇందిరా పరుశురాం నాట్య గురువులను పుష్పమాలాంకృతులను చేసి నూతన వస్త్రాలతో భక్తితో సత్కరించారు.

17 నుంచి శ్రీఅచలేశ్వర మందిర కుంభాభిషేకం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం పాగోలులోని శ్రీకైవల్యాశ్రమ చలాచల భోదోపదేశ మందిర ప్రాంగణంలో ప్రతిష్ఠితమైన శ్రీకమలాత్మికా సహిత అచలేశ్వర స్వామి మందిర కుంభాభిషేకానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీఅచలేశ్వర మందిర పైభాగంలో శివలింగాకారంలో శిఖరాన్ని నిర్మించి అడుగుభాగంలో చుట్టూ కమలం ఆకారంలో సుందర నిర్మాణం చేపట్టారు. మందిరంపై ముందు భాగంలో శ్రీసదాశివమూర్తిని ప్రతిష్టించనున్నారు. ఈనెల 17వ తేదీ బుధవారం నుంచీ కుంభాభిషేక పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు గురువారం విఘ్నేశ్వరపూజ, గురుదర్శనం, గోపూజతో కార్యక్రమాలు ప్రారంభమై యాగశాల ప్రవేశం, రుద్ర పారాయణం, జలాధివాసం, క్షీరాధివాసం, హోమాలు, సదాశివమూర్తి ఊరేగింపు, గురువారం మూలవిరాట్టుకు అభిషేకాలు, ధాన్యాధివాసము, హోమాలు, మూర్తి ఊరేగింపు, పుష్పాధివాసం, 19వ తేదీ శుక్రవారం జ్యేష్ఠ నక్షత్రయుక్త మకర లగ్నము నందు ఉదయం గం.10:05లకు సదాశివమూర్తి ప్రతిష్ఠా కార్యక్రమం, కుంభలగ్నమందు గం.11.05 లకు శిఖర స్వామివారికి కుంభాభిషేకము, తదుపరి అభిజిత్ లగ్నమందు శ్రీకమలాత్మిక సహిత అచలేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.యాగశాల నిర్మాణం, కుంభాభిషేకం చేసేందుకు మందిరంపైకి భక్తులు వెళ్లేందుకు వీలుగా బాదులతో మెట్లు ఏర్పాటుచేయటం తదితర పనులు చేపడుతున్నారు. కుంభాభిషేకానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు ఆలయ ట్రస్టీ మేకా బంగారుబాబు తెలిపారు. భక్తులు కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా బంగారుబాబు విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర, కూచిపూడి : ఈనెల 16వ తేదీ నుంచి 2026వసంవత్సరంజనవరి 14 వ తారీకు వరకు నెలరోజులపాటు నిర్వహించేధరుర్మాస వేడుకలకు గ్రామాలలో వైష్ణవాలయాలు ముస్తాబవుతున్నాయి. కూచిపూడి నాట్యాచార్యుల ఆరాధ్యదైవమైనశ్రీ రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాలస్వామి మందిరంలో నిర్వాహకుల ఆధ్వర్యంలో నెల రోజులు పాటు జరిగే వేడుకలకు మందిరం ముస్తాబయింది. అర్చకుల పర్యవేక్షణలో ప్రతిరోజు ఉదయం 4:30 గంటల నుంచి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. అలాగే తిరుప్పావై పాశురాలపారాయణ, భగవద్గీత పారాయణ నిర్వహిస్తారు. ఈనెల 30వ తారీఖు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనంజనవరి13వ తారీఖున భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కల్యాణం గ్రామసభ వేడుకలు నిర్వహిస్తారు. మొవ్వ మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పెదముత్తేవిమముక్షుజన మహా పీఠాధిపతిశ్రీముత్తెవి గౌర కృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీపతి స్వామి దేవాలయంలో, శ్రీకృష్ణాశ్రమంలో సాంప్రదాయ పద్ధతిలో పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తారు.అలాగే కూచిపూడి,పెదపూడిలలోని రామాలయాలలో, బార్లపూడి, భట్లపెనుమర్రు, పెదసనగల్లు, చినముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, వేములమడ, మొవ్వ, కొండవరం, గూడపాడు లలోని వైష్ణవ దేవాలయాలలో ఈ వేడుకలు నిర్వహించనున్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పొన్నాడ మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాలను కోరుతున్నామని అందుకు అన్ని రాజకీయ పక్షాలు సానుకూలంగా స్పందిస్తున్నా ఇంతవరకు తమ హామీ నెరవేరలేదన్నారు.దేశంలో 18 రాష్ట్రాలు,మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులను ఎస్సీలుగా గుర్తించారని మిగిలిన రాష్ట్రాల్లో బీసీలుగా గుర్తిస్తున్నారు అన్నారు.అందులో మన రాష్ట్రం కూడా ఒకటి దీనిపై అనేక పోరాటాలు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం,గతంలో చంద్రబాబు హయాంలో రజకులను ఎస్సీలుగా జాబితాలో చేరిస్తామని చెప్పారని, బిజెపి ఇతర అన్ని రాజకీయపక్షాలు సానుకూలంగా ఉన్నట్లు ప్రకటించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చటానికి కట్టుబడి ఉందని గతంలో తెలంగాణ మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. మున్సిపాలిటీ,పంచాయితీ కాంప్లెక్స్ లో తక్కువ ధరకు షాపులను రజక వృత్తిదారులు కేటాయించాలన్నారు రజకుల కులం పేరుతో దూషించరాదని ప్రభుత్వం విడుదల చేసిన జీవో 38 సమగ్ర జీవోగా రూపొందించాలన్నారు. రజక వృత్తిదారులకు 250 యూనిట్లు ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు.గతంలో కేటాయించిన చెరువులు,దోబీ ఘాట్లపై రజకులకే పూర్తి హక్కులు ఉండాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దోబీ ఘాట్లు దురాక్రమ కాకుండా ఆపాలన్నారు.రజక కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని దోబీ ఘాట్లకు నిధులు కేటాయించాలి, ప్రతి మండలం,జిల్లా స్థాయిలోనూ రజకుల కొరకు కమ్యూనిటీ హాల్ లో నిర్మించాలన్నారు రజకుల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ పొన్నగల్లు కమ్మన్న కోశాధికారి గుర్రం సుబ్బన్న,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్షం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ:- లేని పి పి పి విధానాన్ని ఉందని మభ్యపెట్టి ప్రజలను మాయమాటలతో మరోసారి మోసం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రతిపక్షం కానీ ప్రతిపక్షం ప్రయత్నిస్తుందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఆదివారం ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి స్థానిక నాయకులతో కలిసి ఆమె మాట్లాడుతూ వసూల్ బ్రదర్స్‌గా ఉన్న మీకు ప్రజలు బుద్ధి చెప్పిన తీరు మారలేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి నందిగామ మున్సిపల్ కమిషనర్‌ను అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మొండితోక బ్రదర్స్‌కు కనిపించడం లేదా, లేక కల్లుండి కబోదులా చూడలేని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉన్నారు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళ్తుంటే పిపిపి అంటూ రాష్ట్రాన్ని అథోగతి పాలు చేయాలని ప్రతిపక్షం కానీ ప్రతిపక్షం ప్రయత్నిస్తుందని హేళన చేశారు. అధికారంలో ఉన్న సమయంలో మీరు ఒక్క గుంట పూర్చలేని పరిస్థితుల్లో ఆనాటి మొండితోక బ్రదర్స్ నేడు మీరు పర్యటిస్తున్న సందర్భాల్లో రోడ్లు మా ప్రభుత్వంలో వేసినవి కాదా అని సూటిగా ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టి బతికారు ఒక్కచోట కూడా ఒక్క ఎకరా ల్యాండ్ వంద పడకల హాస్పిటల్ కానీ, కేంద్రీయ విశ్వవిద్యాలయానికి కొన్నారా అంటే ఏమీ లేదని అన్నారు. కానీ రెండుసార్లు ఉత్తుత్తి శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. స్వర్గీయ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలోనే వంద పడకల హాస్పిటల్ ఎంత త్వరగా నిర్మాణం అవుతుందో కళ్ళకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. మీ హయాంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప రైతులకు ఏనాడైనా అందుబాటులో ఉన్నారా అన్నారు. అధికారంలోకి రాక మునుపు సుబాబుల్ రేట్లు పెంచుతామని యాత్రలు చేసిన మీరు తర్వాత సుబాబులు రైతులను పట్టించుకున్న పాపాన పోయారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో మీ హయాంలో అనేక ఎత్తిపోతల పథకాలు మూలన పడ్డాయని ఒక యాదాద్రి ఎత్తిపోతల పథకం ద్వారా 17 వేల ఎకరాలకు సాగుకు నీరు అందుతుంటే దానిని కూడా మూలన పెట్టిన ఘనత మీకే దక్కుతుందని అన్నారు. నందిగామ సిసిఐ ద్వారా లక్ష క్వింటాల పత్తి కొనుగోలు జరిగాయని అన్నారు. సీసీఐ విధానాలలో మార్పులతో కొంత ఆలస్యం అయినా గాని రైతుల ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్నాయని తెలిపారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా రెండు విడతల అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ఉచిత గ్యాస్, పిఫోర్ విధానం ద్వారా పేదలను అక్కున చేర్చుకుంటున్న సంపన్నులతో పాటు అన్న క్యాంటీన్ ద్వారా నిత్యం వందలాదిమంది నిరుపేదలకు ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెడుతున్నామని అన్నారు. డీఎస్సీ ద్వారా నియోజకవర్గంలో 67 మందికి ప్రభుత్వ ఉద్యోగ కల్పన మాది కాదా అని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్లు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం కూటమితో సాధ్యం కాలేదా అది మీకు తెలియదా అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 37 వేల మందికి ఉదయం 10 గంటలకల్లా సుమారు 16 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో ప్రతినెల మొదటి తారీఖున అందిస్తున్నామని చెప్పటానికి గర్వంగా ఉందని అన్నారు. మాట్లాడితే సిగ్గుండాలి అంటున్న మాజీ ఎమ్మెల్యేకి సిగ్గుందా అని ప్రశ్నించారు. కేంద్రీయ విశ్వ విద్యాలయ నిర్మాణానికి రాఘవపురం సమీపంలో నాలుగు ఎకరాల సదువు కార్యక్రమం జరుగుతుందని దానికి నిధులు 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో చదును చేసి నాలుగు ఎకరాలను అందించి రానున్న రెండు సంవత్సరాల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నిర్మించి చూపిస్తామని అన్నారు. అక్కడ మరణించిన వ్యక్తి కుటుంబానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని అన్నారు. తన హాస్పిటల్‌లో నిండు గర్భిణి ఏ విధంగా నష్టపోయిందో అందరికీ తెలుసని ఇప్పటివరకు ఆ కుటుంబాన్ని ఆదుకున్నారా అని ప్రశ్నించారు. రెండు గంటల వరకు తన వ్యక్తిగత వృత్తి నిర్వహించి తరువాత తన ఇంట్లో, ఆఫీసులో ఏం చేస్తున్నారో ఇటీవల వారి నాయకుల కుస్తీలతో ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారం ఉందని ప్రజలకు కూడా తెలుసని అన్నారు. మేము అభివృద్ధి వైపు ముందుకెళ్తాం పగలు ప్రతీకారాలు వైపు పట్టించుకోము అంటూ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి చురకలు అంటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ సంఘాల ఉపాధ్యక్షులు కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నందిగామ ఏఎంసి వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాల ప్రసాద్, దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్, సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు,పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల లక్ష్మీనారాయణ, కత్తురోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

మీ ఎమ్మెల్యే పవర్‌ను ఎదుర్కోవటానికి నేను సిద్ధం!

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు



విశాలాంధ్ర-నందిగామ:-ఎమ్మెల్యే పవర్‌ను ఎదుర్కోవటానికి నేను మా పార్టీ సిద్ధమని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు అన్నారు. ఆదివారం నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను ఆయన ఖండించారు. ఆదివారం సాయంత్రం ఓ ప్రకటన ద్వారా ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పవర్‌ని ఇసుక వాటాల దగ్గర అక్రమ గ్రావెల్ దగ్గర అవినీతి సంపాదన కోసం చూపించడం కాదని, ప్రజా సమస్యల మీద రైతుల ఇబ్బందుల మీద మీ పవర్ చూపించండి వాటిని పరిష్కరించండి అని అన్నారు. అది చేతకాని మీరు మా మీద మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీద చూపిస్తామంటే మేము రెడీగా ఉన్నాం ఎదుర్కోవటానికి అని అన్నారు. సిగ్గులేదు అనే పదాన్ని నందిగామకు పరిచయం చేసింది మీరేనని అన్నారు గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని సైకో అని ఎన్నిసార్లు మీరు మాట్లాడారు ఆరోజు లేని బాధ ఈరోజు మేము చంద్రబాబుని విమర్శిస్తే మీకు ఎందుకు అని అన్నారు మీరేం చదువుకున్నారు మీకు ఎంత జ్ఞానం ఉందో మీరు గతంలో ఏం మాట్లాడారో పాత వీడియోలు ద్వారా పరిశీలించుకోమని ఎద్దేవా చేశారు. మా ఇంట్లో ఏం జరుగుతుందో చెప్పిన మీరు ముందు రాత్రి 8 దాటాక మీ ఇంట్లో ఏం జరుగుతుందో తెలుసుకోమని మాట్లాడాలని, అవినీతి సంపాదన వాటాల కోసం అక్రమ సంపాదన వాటాల కోసం మీ ఇంటి కింద ఎవరెవరు కొట్టుకుంటున్నారో నందిగామ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. ఎవరింట్లో ఏం జరుగుతుందో ఎవరి బాగోతం ఎవరికీ తెలియదు. నందిగామ ప్రజలందరికీ తెలుసు మీరు దిగజారిపోయి మాట్లాడారు ఇంకోసారి ఇలాంటివి మాట్లాడి నన్ను నేను దిగజార్చుకోలేను ఇలాంటివి మాట్లాడాలని కూడా నాకు లేదు దయచేసి నన్ను ఇంకోసారి ఇలా మాట్లాడేలా చేయవద్దు అని అన్నారు. మీ అనుభవం ఏంటో మీ పరిపాలన ఏంటో రైతుల సమస్యలపై ప్రతి పునుగులపై కసాయి 50 మీకున్న అవగాహన ఏంటో ప్రముఖ పత్రికల్లో వచ్చిన కథనాలే నిదర్శనమని అన్నారు. మంత్రుని కలిసో అసెంబ్లీలో మాట్లాడితే సమస్య పరిష్కారం కాదని పరిష్కార దిశగా ఐఏఎస్ ద్వారా ఎన్ని ప్రయత్నాలు చేసామో గత ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్‌లను కలిసి అడిగి తెలుసుకోమని సూచించారు. వంద పడకల హాస్పిటల్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరుకి ఆలోచన చేసింది ఎవరో ఎంత కసరత్తు చేసామో ఆనాటి ఐఏఎస్‌ను అడిగి తెలుసుకోమని అన్నారు. శివాలయం అభివృద్ధి కొరకు బీజం ఎవరు వేశారు. ఎవరు నిధులు మంజూరు చేయించారో ఆ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. మేము చేసిన వాటిని మేము సాధించిన వాటిని మీ గొప్పలుగా చెప్పుకోవడానికి మీకు సిగ్గులేదు అని మీ అభివేకానికి సూచకగా భావించాలని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మున్సిపాలిటీలో చేసిన నాణ్యతలేని పనులపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిగి ఎంత ఫైన్లు విధించారు. నాటి నేటి ఎమ్మెల్యే మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. మీ మూర్ఖత్వానికి 100 పడకల ఆసుపత్రి భవిష్యత్ నాశనం అయిందని రానున్న రోజుల్లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా దాన్ని విస్తరించుకోవడానికి లేకుండా కుదించి నాశనం చేశారని అన్నారు. పేదల ఆత్మాభిమానాన్ని వేరొకరి దగ్గర తాకట్టు పెట్టేలా తీసుకువచ్చారని అన్నారు. సూపర్ సిక్స్ పేరు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక స్విచ్ కొట్టి స్టేడియం దాటించేసారని అన్నారు. 18 ఏళ్ల మహిళలకు ఇచ్చిన హామీ ఏమైందని 50 వేలకే పెన్షన్ ఇస్తానన్నది ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకు పిచ్చి పట్టిందని, పిచ్చి పట్టే పనులు చేస్తున్నారని అజ్ఞాతంలో చేసే పనులకు పిచ్చే అని అంటారు అని అన్నారు. అక్రమ గ్రావెల్ రవాణా చేసి రెండు నిండు ప్రాణాలు మీరు తీస్తే దాన్ని ప్రశ్నించిన మాపై హాస్పిటల్లో అత్యవసర సమయంలో వచ్చిన ప్రాణికి ప్రాణాలు కాపాడటానికి డాక్టర్ ప్రయత్నాలు చేస్తారని దాన్ని కూడా రాజకీయంగా మాట్లాడారని మీ నాన్నగారు కూడా హాస్పిటల్లోనే చనిపోయారు అన్న విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఒకసారి మిమ్మల్ని మీరు సంరక్షించుకోగలరనీ, మీరు మానసికంగా బలహీనపడి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అవి మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న వారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

రవి మృతికి మొండితోక సంతాపం

విశాలాంధ్ర నందిగామ:- మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన పరిమి కిషోర్ సోదరుడు పరిమి రవి అకాల మరణం చెందటం వారి కుటుంబానికి తీరని లోటని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్మోహన్రావు అన్నారు ఆదివారం పరిమి రవి అకాల మరణం చెందారని తెలుసుకొని వారి గ్రామానికి వెళ్లి రవి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

బైక్‌ను ఢీకొన్న కారు - ఒకరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర -కంచికచర్ల : కంచికచర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కీసర కళాశాల సమీపంలో, విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉంది. ట్రాఫిక్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న దంపతులను అదే మార్గంలో ప్రయాణిస్తున్న కారు వెనుక నుంచి ఢీకొనటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న దుర్గా సురేష్ కుమార్ హెల్మెట్ ధరించి ఉండటంతో అతనికి తలకు ఎలాంటి గాయం కాకుండా సురక్షితంగా బయటపడ్డాడు. అయితే, హెల్మెట్ ధరించని మహిళా పిలియన్ రైడర్ రమణ తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆమెను వెంటనే ఆసుపత్రి కి తరలించగా, ప్రస్తుతం ఐసీయూలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రాణాలు కాపాడిన హెల్మెట్:ఈ ఒక్క సంఘటన ద్వారానే హెల్మెట్ ప్రాణాలను కాపాడే అత్యంత కీలకమైన భద్రతా పరికరం అనే విషయం మరోసారి స్పష్టమైంది. బైకును కారు ఢీకొన్న ప్రమాదంలో హెల్మెట్ ధరించిన బైక్ రైడర్ ప్రాణాపాయం నుంచి బయటపడగా, హెల్మెట్ లేకపోవడం వల్ల పిలియన్ రైడర్ ప్రాణాపాయ పరిస్థితిలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కోగంటికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కంచికచర్ల : రాష్ట్ర మార్కెట్ యార్డ్ సంఘ ఉపాధ్యక్షులు గా ఎన్నికైన కోగంటి బాబును రంగస్థల కళాకారుల అధ్యక్షులు తాతినేని సూరిబాబు ఆధ్వర్యంలో కంచికచర్ల టిడిపి కార్యాలయంలో పూలమాల తో పాటు శాలువాలతో కళాకారులు కోగంటి బాబును ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాకారుల ఉద్దేశించి కోగంటి బాబుమాట్లాడుతూ కళాకారులకు అన్ని రకాలుగా చేయూతనిస్తానని కోగంటిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కోనేటి పూర్ణయ్య సజ్జనపు వెంకట కృష్ణయ్య చక్రాల నరసింహారావు సజ్జనపు సత్యనారాయణ మండల నాగేశ్వరరావు వీరితోపాటు పార్టీ నాయకులు గుత్త ఓంకార్ పుల్లగూర బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర, రెడ్డిగూడెం : పదవ తరగతి విద్యార్థులకు ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మండలంలోని కుదప, కూనపరాజుపర్వ గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తమ సంస్థ ద్వారా

వ్యక్తిత్వ వికాస శిక్షణ ఏర్పాటు చేసి, అనంతరం వీటిని పంపిణీ చేసినట్లు సంస్థ నిర్వాహకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దేపల్లి కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ అద్దేపల్లి కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించి భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఆదివారం తెలవారు జామునా పట్టణం లోని రావి టెక్స్‌టైల్ సమీపంలోని అద్దేపల్లి కాంప్లెక్స్‌లోని వాణిజ్య దుకాణాల సముదాయంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లక్షాలది రూపాయల విలువైన దుకాణాల్లోని వస్త్రాలు, విలువైన యంత్ర సామాగ్రి కాలీ బూడిదయ్యాయి. విషయం తెలుసుకొని ఘటన స్థానం చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది. ఉయ్యూరు, హనుమాన్ జంక్షన్, పరిసర ప్రాంతాల నుండి అగ్నిమాపక శకటాలను తెప్పించి మరి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదం జరిగిన కాంప్లెక్స్ లోనే ఓ జూనియర్ కళాశాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెల్ ఫోన్ షాపులో ముందుగా మంటలు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పట్టణంలోని గుడివాడలో అగ్నిప్రమాదం సంభవించడంతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సంఘున స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రభుత్వపరంగా వచ్చే సహాయం వెంటేన భాదితులకు అందేల చర్యలు తీసుకుంటమన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమే చర్యలు తీసుకున్న ఫైర్ యంత్రాంగాన్ని అభినందించారు.

రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహరించాలి

టీచర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మహాజనసభలో కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక టీచర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎం.కృష్ణయ్య అధ్యక్షతన ది.జగ్గయ్యపేట & వత్సవాయి మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ స్కూల్స్ ఎంప్లాయిస్ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మహాజన సభ ఆదివారం సొసైటీ బిల్డింగ్ లో జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా కె డి సి సి బ్యాంకు చైర్మన్ మరియు మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఎం. కృష్ణయ్య మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకున్న సభ్యులందరూ సకాలంలో లోను వాయిదాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ సొసైటీలో లోన్ తీసుకున్న సభ్యులందరూ వ్యక్తిగత ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలని అనుకోని ప్రమాదాలు జరిగిన సమయంలో అది ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. కె డి సి సి బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం మాట్లాడుతూ సొసైటీ నుండి లోన్ తీసుకొన్న సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యులందరూ రికరింగ్ డిపాజిట్ ఖాతాలు తెరవడం ద్వారా పొదుపు అలవాట్లను పాటించాలని కోరారు. కృష్ణా జిల్లాలో ఉన్న టీచర్స్ సొసైటీలలో జగ్గయ్యపేట సొసైటీ పనితీరు బాగుందని మెచ్చుకున్నారు.ఈ సభలో టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ నుండి లోన్ కొరకు దరఖాస్తు చేస్తున్న 13 మంది సభ్యులకు కలిపి మంజూరైన 1,02,75,000 రూపాయల చెక్కును నెట్టెం రఘురాం మరియు శ్రీ రామ్ రాజగోపాల్ ల చేతుల మీదుగా లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి అందించారు. అనంతరం సొసైటీ సంఘ సభ్యులకు డివిడెంట్ ను పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం నియోజకవర్గ కమిటీల నియామకం

విశాలాంధ్ర-తిరువూరు: నియోజకవర్గ కేంద్రంలోని సూర్య రెస్టారెంట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం %బాజ% కులాల సమాలోచన సమావేశం గద్దల ఆదాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం వర్గాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.సమావేశానంతరం నియోజకవర్గంతో పాటు మండలాలు, పట్టణ స్థాయిలలో నూతన కమిటీలను నియమించారు. నియోజకవర్గ అధ్యక్షులుగా గద్దల ఆదం ప్రధాన కార్యదర్శిగా బొడ్డుకుళ్ల ప్రేమ్ రాజును నియమించారు. కమిటీ సభ్యులుగా వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,సీనియర్ నాయకులను ఎంపిక చేశారు.మండలాల వారిగా ఎన్నుకున్న సభ్యుల వివరాలు గంపలగూడెం మండలం అధ్యక్షుడు మెరుగు రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణారావు, తిరువూరు మండలం అధ్యక్షుడు పెరుమళ్ళ నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఇనపనూరి రవి, ఏ కొండూరు మండలం అధ్యక్షుడు చింతిరాల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మేకల రామారావు, విసన్నపేట మండలం అధ్యక్షుడు పొగట్ల శాంతా భూషణం, ప్రధాన కార్యదర్శి తాళ్ల సురేష్, తిరువూరు పట్టణం అధ్యక్షుడు కొలికపోగు చిన్ని, ప్రధాన కార్యదర్శి గొల్లమండల సత్యం,మండల సీనియర్ నాయకులు దొడ్డ నారాయణ, కొమ్ము బాబురావు, వనవర్ల దేవిడ్ రాజు, బదుగు భాస్కరరావు, మ. గోపాల్, కొత్తపల్లి సుందర రావు.సలహాదారులుగా దుబ్బాక వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ ప్రేమ రాజు.రాజ్యాంగ హక్కుల పరిరక్షణ లక్ష్యంగా సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయి నుండి పటిష్టంగా నిర్మించేందుకు నూతన కమిటీలు పనిచేస్తాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన విసన్నపేట ఎంపీపీ గెద్దల మల్లయ్య తిరువూరు మున్సిపల్ చైర్మన్ కొలిపోగు నిర్మలలను సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్యాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం సి ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాజు మరియు పోలీస్ సిబ్బంది కలిసి రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండి చట్టాన్ని గౌరవిస్తూ సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు.అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, రాజకీయ నాయకుల ప్రభావానికి లోనుకాకుండా పూర్తిగా చట్ట పరిధిలోనే ఉండాలని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో శాంతియుత వాతావరణాన్ని భంగం కలిగించే చర్యలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మంచి మార్గంలో నడవాలని హితవు పలికారు.ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్న రౌడీ షీటర్లు, భవిష్యత్తులో అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండి, రాజకీయ ప్రమేయం లేకుండా శాంతియుతంగా ప్రవర్తిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో పలు మత సంబంధమైన కార్యక్రమల్లో ఆదివారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఆటోనగర్ మూడో లైన్‌లో నిర్వహించిన గార్మి షరీఫ్ వేడుకల్లో, భవాని దీక్ష దారుల ఇరుముడి, పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. గార్మీ వెడుకల్లో ముస్లి పెద్దలతో కలసి ఉత్యవాలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో దీక్షలు ముగించుకున్న సర్వమాలాదారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యాక్రమంల్లో టిడిపి రూరల్ అధ్యక్షుడు వాసే మురళీ, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, చైర్మన్ పట్టపు చిన్న, టిడిపి నాయకులు చేకూరు. జగన్మోహన్‌రావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, వేమూరి త్రినాథ్ పాల్గొన్నారు.

28న ఎన్జీజీవోస్ నగరశాఖ ఎన్నికలు

విశాలాంధ్ర-విజయవాడ, గాంధీనగర్ : ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ విజయవాడ నగర శాఖకు ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఏపీ ఎన్జీజీవోస్ జిల్లా సహాధ్యక్షుడు వి.వి ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ విజయవాడ నగర శాఖ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఈనెల 16 న ఎన్జీవోస్ హెూమ్ నందు పబ్లిష్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలకు నామినేషన్లు డిసెంబర్ 22న స్వీకరించడం, జరుగుతుందన్నారు. నగర శాఖకు సంబంధించి అధ్యక్షుడు 1, సహధ్యక్షులు 1,, కార్యదర్శి,1, కోశాధికారి 1, కార్యనిర్వాహక కార్యదర్శి- 1ఉపాధ్యక్షులు-4, మహిళా ఉపాధ్యక్షురాలు -1, సంయుక్త కార్యదర్శి- 5 మహిళ సంయుక్త కార్యదర్శి 1, డి ఈ సి మెంబర్లు 5 కలిపి మొత్తం 21 పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ లో ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22న నామినేషన్లు స్వీకరిస్తామని, అదేరోజు నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా ప్రచురణ నిర్వహిస్తామన్నారు. ఒక్కొక్క పోస్ట్ కు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయితే అదే రోజున ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రకటిస్తామని.. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేస్తే 28న ఎన్నికలు నిర్వహించి అదేరోజు కౌంటింగ్ అనంతరం ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల అధికారి వి.వి.ప్రసాద్ తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణను పర్యవేక్షకుడిగా జిల్లా కోశాధికారి బి.సతీష్ కుమార్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు జారీచేసినట్లు ఎన్నికల అధికారి ప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ **నెలకుదుటి సౌమ్య, తండ్రి గిరిధర్**, డోర్.నెం. 77-16-3, ప్రకాష్‌నగర్, పాయకాపురం, విజయవాడ వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ తన తల్లి **నెలకుదుటి దుర్గ, భర్త గిరిధర్ గారి** నుండి విజయవాడ సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ దఖలు దస్తావేజు ద్వారా ముత్యాలంపాడు, విజయవాడ నందు గల ఖాళీ నివేశన స్థలమును అందచేసి యున్నారు. సదరు ఆస్థి యొక్క లింక్ డాక్యు మెంట్లు, విజయవాడ సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన **(1) దస్తావేజు నెం. 9890/2006, తేది : 06-07-2006, (2) దస్తావేజు నెం. 2948/2013, తేది : 08-04-2013, (3) దస్తావేజు నెం. 5038/2014, తేది : 26-05-2014 మరియు (4) దస్తావేజు నెం. 2573/2021, తేది : 17-03-2021**లు సదరు నాలుగు దస్తావేజులను లాయరు గారికి వెరిఫికేషన్ నిమిత్తం ఇవ్వటానికి, ఇంటి నుండి బయలుదేరి ఫొటోస్టాట్ తీయించి ఇవ్వాలని సూర్యారావుపేట, డోర్నకల్ రోడ్డు ఎదురుగా, కోర్టుల వద్ద **ది.08-12-2025 మధ్యాహ్నం 12.00 గం॥ల** సమయములో తన యొక్క టూవీలర్‌పై వచ్చుచుండగా ఎక్కడో జారిపడిపోయినవి. జిరాక్స్ తీయించుటకు చూడగా సదరు **(4) నాలుగు దస్తావేజులు** గల కవరు కనపడక పోవటంతో నేను వెనక్కి వెళ్ళి వెతికినా ఎక్కడా దొరకలేదు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని లేదా నా క్లయింట్‌కు గాని అందజేయవలసినదిగా కోరు చున్నాను. సదరు డాక్యుమెంట్లు ఉపయోగించి లబ్ధి పొందాలని చూసిన మేము తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురని తెలియజేయుచున్నాము.

చలసాని అజయ్‌కుమార్, న్యాయవాది
ఫోన్ : 94407 22222
విజయవాడ, తేది : 12-12-2025

ప్రకటన

నా క్లయింట్ అనగా, విజయవాడ నగరము, లబ్బీపేట, కృష్ణానగర్, డోర్.నెం. 40-3-1 కాపురస్తులయిన **కలిదిండి వెంకట రాయపరాజు గారి కుమారుడు అయిన కలిదిండి వెంకట సత్యరామచంద్రరాజు** గారి సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

ది. **04-08-2021వ తేదీన కలిదిండి వెంకట సత్యరామచంద్రరాజు, తండ్రి వెంకట రాయపరాజు** విజయవాడ వారి నుంచి బెంగుళూరు కాపురస్తులయిన **అరవి గణేష్ గారి భార్య అయిన వివేక్ సహశ్రీనమస్ గారు** పటమట సబ్-రిజిస్ట్రారు గారి ఆఫీసులో **దస్తావేజు నెం. 6260/2021**గా నమోదు కాబడిన ఒరిజినల్ దస్తావేజును నా క్లయింట్ ది. **11-11-2025వ తేదీన** బెంజికంపెనీ నుండి పటమట సెంటరుకు సదరు దస్తావేజును ఫొటోస్టాట్ కాపీలు నిమిత్తం రాగా సదరు ఒరిజినల్ దస్తావేజు పోయినది. నా క్లయింటు ఎంత వెతికినా, ప్రయత్నించినా దొరకలేదు. కావున ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సువారికి తెలియపరచవలయును.

నర్రా నాగేశ్వరరావు, Bsc, MSW, B.L.,
న్యాయవాది, పటమట, విజయవాడ-8
సెల్ : 98485 23050, 89199 09266
విజయవాడ, తేది : **14-12-2025**

ప్రకటన

నా క్లయింట్ అనగా, పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ళ మండలం, ఏలూరుపాడు, జువ్వలపాలెం, డోర్.నెం. 2-200, **గోకరాజు వెంకట శివరామరాజు గారి కుమార్తె అయిన గోకరాజు స్వాతి గారి** సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ది. **20-07-2021వ** తేదీన కలిదిండి వెంకట రాయపరాజు గారి కుమారుడు అయిన కలిదిండి సత్యరామచంద్రరాజు గారు వద్ద పటమట గ్రామ కాపురస్తులయిన అమిత గణేష్ గారు కొనుగోలు చేసిన **దస్తావేజు నెం. 6298/2021**గా పటమట సబ్-రిజిస్ట్రారు గారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజును నా క్లయింట్ ది. **30-10-2025వ** తేదీన ఫొటోస్టాట్ నిమిత్తం పటమటలంక నుండి పటమట సెంటరుకు తీసుకు వస్తుండగా పోయినది. సదరు దస్తావేజు గురించి ఆ రోజు నుండి ఎంత వెతికిననూ, ప్రయత్నం చేసినా దొరకలేదు. కావున ఎవరికరైనా సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సువారికి తెలియపరచవలసయును.

నర్రా నాగేశ్వరరావు, Bsc, MSW, B.L.,
న్యాయవాది, పటమట, విజయవాడ-8
సెల్ : 98485 23050, 89199 09266
విజయవాడ, తేది : **14-12-2025**

ప్రకటన

నా క్లయింట్ అనగా, విజయవాడ నగరము, లబ్బీపేట, కృష్ణానగర్, డోర్.నెం. 40-3-14 కాపురస్తులయిన **కలిదిండి వెంకట రాయపరాజు గారి కుమారుడు అయిన కలిదిండి వెంకట సత్యరామచంద్రరాజు** గారి సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

ది. **04-08-2021వ** తేదీన **కలిదిండి వెంకట సత్యరామచంద్రరాజు గారి కుమారుడు అయిన కలిదిండి వెంకట సత్యరామచంద్రరాజు గారి** వద్ద నుండి కర్నాటక రాష్ట్రం, బెంగుళూరు నగర కాపురస్తులయిన అనూరాధ ప్రశాంత్ కామత్ గారి భార్య అయిన ప్రశాంత్ ప్రకాష్ కామత్ గారు పటమట సబ్ రిజిస్ట్రారు గారి ఆఫీసులో **దస్తావేజు నెం. 6261/2021**గా రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజును ది. **11-11-2025వ తేదీన** బెంజికంపెనీ నుండి పటమట సెంటరుకు సదరు దస్తావేజును ఫొటోస్టాట్ కాపీలు నిమిత్తం రాగా మార్గమధ్యములో దస్తావేజు పోయినది. ఆ రోజు నుంచి నా క్లయింట్ ఎంత ప్రయత్నం చేసినా దస్తావేజు దొరకలేదు. కావున పైన పేర్కొన్న దస్తావేజు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సువారికి తెలియపరచవలయును.

నర్రా నాగేశ్వరరావు, Bsc, MSW, B.L.,
న్యాయవాది, పటమట, విజయవాడ-8
సెల్ : 98485 23050, 89199 09266
విజయవాడ, తేది : **14-12-2025**

ప్రకటన

నా క్లయింట్ అనగా, విజయవాడ నగరము, లబ్బీపేట, కృష్ణానగర్, డోర్.నెం. 40-3-4 కాపురస్తులయిన **కలిదిండి వెంకట రాయపరాజు గారి భార్య అయిన శ్రీమతి కలిదిండి బంగారమ్మ గారి** సంజాయిషీతో యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

ది. **20-07-2021వ** తేదీన **కలిదిండి వెంకట రామచంద్రరాజు, తండ్రి వెంకట రాయపరాజు గారి** వద్ద నుండి హైదరాబాద్, జూబ్లీహిల్స్, షేక్‌పేట కాపురస్తులయిన **అల్కనంద ప్రకాష్ గారు దస్తావేజు నెం. 6299/2021**గా పటమట సబ్-రిజిస్ట్రారు గారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజును నా క్లయింట్ **ది. 01-12-2025వ** తేదీన పటమట సెంటరుకు పటమటలంక నుండి తీసుకువస్తుండగా పోయినది. సదరు దస్తావేజు ఎంత వెతికిననూ దొరకలేదు. కావున ఎవరికరైనా సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సువారికి తెలియపరచవలసయును.

నర్రా నాగేశ్వరరావు, Bsc, MSW, B.L.,
న్యాయవాది, పటమట, విజయవాడ-8
సెల్ : 98485 23050, 89199 09266
విజయవాడ, తేది : **14-12-2025**

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పోతినేని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మంగళగిరి పట్టణంలోని ఆయన నివాసంలో ఆంధ్రప్రదే శ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిరంతరం నిబద్ధతతో పనిచేస్తున్న పోతినేని శ్రీనివాసరావు మరింత ముందుకు సాగుతూ, ఉన్నత పదవులు అధిరోహించాలని బత్తుల హరిదాసు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆనంద్ కృష్ణ, నరేష్, రత్నబాబు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర-దుగ్గిరాల: తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఆదివారం దుగ్గిరాలలో తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు .రైలుపేట బోసు బొమ్మ సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరైన పోతినేని శ్రీనివాసరావు ముందుగా దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు మండల నాయకులు పుష్పగుచ్చాలను అందించి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద ప్రత్యేక పదార్థాలతో ఏర్పాటు చేసిన వంటకాలను నిరుపేదలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, ఎంపీపీ షేక్ జబీన్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీరాణి,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తాళ్ల అశోక్ యాదవ్,డీసీ చైర్మన్ గొర్నేని అనిల్,మాజీ ఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణ ప్రసాద్,ఎంపీటీసీ సభ్యురాలు వాసిరెడ్డి లక్ష్మి, మండల నాయకులు దేవరపల్లి చంటి,బుస్సా నాగరాజు, ఎండి జలాలుద్దీన్,పర్వతనేని హర్ష, నందిపాటి జోగారావు, మన్నెం అశోక్, జూపూడి వెంకటేశ్వరరావు, గరిక శ్రీను,గోగం నాగేశ్వరరావు, పోసాని అప్పారావు,సుంకరి బిట్టు, అన్నాబత్తుని కళ్యాణ చక్రవర్తి,ఉన్నం బాబురావు, చిలువూరు శేషగిరి,చిలువూరు ఏసుపాదం,మెగావత్ శంకర నాయక్,ఎద్దు ప్రసాద్,కోనంగి శంకర్,కేసంనేని వాసుబాబు,ఉన్నం వెంకయ్య,పసుపులేటి వరదరాజులు,బొజ్జ బాలు యాదవ్,పాటిబండ్ల కిరణ్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేహెచ్ఐటీ కళాశాలలో ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శివారులో నెలకొన్న కళ్లం హరనా ధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నందు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మరియు ఐఓటి రంగాలలో విద్యార్థులకి అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో మేకర్ ల్యాబ్ ఆన్ వీల్ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు వివిధ నూతన ఆవిష్కరణలు పై అవగాహన నిర్వహించినట్టు కళాశాల డైరెక్టర్ డా.మొవ్వ ఉమాశంకర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ 3వ సంవత్సరం విద్యార్థులకు ఈ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్ వాహనం అన్ని సాంకేతిక పరిజ్ఞానం కలిగిన యంత్ర పరికరాలతో కూడిన విజ్ఞాన సహకారాలతో కూడిన అవగాహన అందించారు. 25 మంది విద్యార్థులు సమూహం సభ్యులకు సాంకేతిక అంశాలపై అవగాహన, శిక్షణ ఇచ్చారు. మొత్తం 150 మంది విద్యార్థులు ఈ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్ వాహనంలో సాంకేతిక అంశాల పై అవగాహన పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డాక్టర్ సతీష్, డాక్టర్ రత్నం, కళాశాల ఉపాధికల్పన అధికారి డాక్టర్ పిఎల్ మాధవ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. పీజీఆర్ఎస్‌లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీల వివరాలు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

భక్తులకు అసౌకర్యాలు కలుగనీయొద్దు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక శ్రీనివాసరావుపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశాల మేరకు చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాల డీసీఎంఎస్ చైర్మన్ వద్రాణం హరిబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, తోట రామకృష్ణల ఆహ్వానం మేరకు దేవస్థానంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటు చేయనున్న భోజనశాల శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వద్రాణం హరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిబాటలో భాగంగా దేవాలయాల అభివృద్ధి..భక్తుల సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వరస్వామి దేవస్థాన మెంబర్లు తిరుమలశెట్టి భారత్, ఎస్‌వి కుమార్, రామకృష్ణ, ఆర్ఆర్‌కె, కొండలు, బాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కంద్రికలో జనని సీడ్స్ ప్రత్తి ప్రదర్శన క్షేత్రం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలంలోని కంద్రిక గ్రామంలో రైతుల పొలాల్లో జననీ వారి జననీ-555 కంపెనీ ఆధ్వర్యంలో ప్రత్తి ప్రదర్శన క్షేత్ర కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ ప్రదర్శన క్షేత్ర కార్యక్రమానికి ప్రముఖ జోసిల్ కంపెనీ మేనేజర్ టి.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. జనని-555 బీజీ-2 రకం అధిక వర్షాలతో వచ్చే తెగుళ్ల సైతం తట్టుకొని గులాబీ రంగు పురుగు, చీడపీడలను తట్టుకొని మంచి పంటతో అధిక దిగుబడులను తెస్తుందని రైతులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. జనని-555 రకం ప్రతికూల వాతావరణంలో కూడా అధిక కాపుతో ప్రత్తి తీతకు అనుకూలంగా ఉందని జెట్టి శ్రీనివాసరావు అనే రైతు తన పొలంలో ఏర్పాటుచేసిన ప్రత్తి ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు తెలియజేశాడు. ఫిరంగిపురం, సత్తెనపల్లి, ఎడ్లపాడు, నాదెండ్ల, మేడికొండూరు మండలాల నుంచి సుమారు 1500 మంది రైతులు పెద్దసంఖ్యలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిన్న పత్రికల ఐక్యతే 'సామ్నా' లక్ష్యం : రమణా రెడ్డి

సామ్నా గుంటూరు జిల్లా నూతన కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 2018లో ఏపీడబ్ల్యూజే అనుబంధంగా ఏర్పాటైన స్టేట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (సామ్నా) వెనుక ఒక గొప్ప లక్ష్యం ఉందని సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.రమణారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఒక తాటిపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో దివంగత అంబటి ఆంజనేయులు సామ్నా అవసరాన్ని గుర్తించి ఈ సంఘాన్ని స్థాపించారని ఆయన గుర్తు చేశారు. సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు కృషితో సంఘం ఒక స్థాయిలో నిలదొక్కుకుందని, అలాగే ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు సంకల్పం, మార్గదర్శకంతో సామ్నా మరింత పటిష్టంగా ముందుకు సాగుతోందని రమణారెడ్డి పేర్కొన్నారు. సామ్నా జిల్లా సమావేశం, జిల్లా కమిటీ ఎంపిక స్థానిక జిల్లా సీపీఐ కార్యా లయంలోని వీసీకే సమావేశ మందిరంలో గుంటూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే మీరా, కె.రాంబాబుల ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రమణారెడ్డి సామ్నా ప్రధాన లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. సమావేశం అనంతరం సామ్నా గుంటూరు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు వెన్నపూస దశరథరామిరెడ్డి (మాట కోసం), కార్యదర్శిగా సిహెచ్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మౌలాలి (ప్రతి నిమిషం), సంయుక్త కార్యదర్శిగా వహీద్ భాషా (బలగం న్యూస్), కోశాధికారిగా ఎల్.వెంకటేశ్వరరావు (తెనాలి టైమ్స్) ఎన్నికయ్యారు. అలాగే ఈసీ సభ్యులుగా ఎం.శ్రీనివాసరావు (ప్రోగ్రెస్ న్యూస్), పి.దేవానంద్ మొనగాడు (పక్ష పత్రిక), బాలాజీ సింగ్ (మన కళాశాల వారపత్రిక) ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు రమణా రెడ్డితో పాటు ప్రజాభీష్టం దినపత్రిక ఎడిటర్ ఎం.వి. సుబ్బారావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐజేయు మాజీ నాయకులు మార్కండే యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు పర శ్యామ్, గుంటూరు నగర కమిటీ అధ్యక్షకార్యదర్శులు వెంకయ్య, కార్తీక్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుజి బాబు, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, లూర్థరాజు, సుబ్బారావు, పత్రికల ఎడిటర్లు, పబ్లిషర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

పునర్వినియోగం ఇంధన వనరులను వినియోగించుకోవాలి: నజీనా బేగం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రత్యామ్నయ, పునర్వినియోగ ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి నజీనా బేగం పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం, చలపతి ఫార్మసీ కాలేజీ సౌజన్యంతో జాతీయ ఇందన పరిరక్షణ దినోత్సవంను ఆదివారం నిర్వహించింది. ఇందులో భాగంగా గ్రీన్ ఇండియా రన్ ర్యాలీని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం, నేతాజీ చెరువు ఎదురుగా వెళుతూ, తారకరామా నగర్ ఎక్స్టెన్షన్ వరకు నిర్వహించారు. ర్యాలీలో నజీనా బేగం మాట్లాడుతూ ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించడం, మొక్కలను విరివిగా నాటటం, స్థిరమైన విధానాల ద్వారా ఇందన పొదుపు పాటించాలన్నారు. తద్వారా పర్యావరణాన్ని సంరక్షించేందుకు తోడ్పడు తుందని చెప్పారు. హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ రామ కోటేశ్వర రావు, పర్యా వరణ విద్యా జిల్లా సమన్వయకర్త డి.తిరుపతి రెడ్డి, చలపతి కాలేజీ ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో మండలి సిబ్బంది, హార్టుఫుల్ నెస్ మెడిటేషన్ కేంద్రం వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నియామక పత్రాల జారీ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 16వ తేదీన కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదివారం పరిశీలించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వీఐపీ, వీవీఐపీ హాజరు నేపథ్యంలో సభా వేదిక వద్ద ఇన్నర్, ఔటర్ కార్డన్ బందోబస్తు ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ప్రశాంతంగా, భద్రతా లోపాలు లేకుండా నిర్వహించేందుకు తగిన సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించాలని సూచించారు. ఈ పరిశీలనలో ట్రైనింగ్ డీఐజీ సత్య యేసు బాబు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా పాల్గొన్నారు. అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి, ఏటీవీ రవికుమార్, ఏ.హనుమంతు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌కు సత్కారం

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : జిల్లా గ్రంథాలయ సంస్థకు మహిళా ఛైర్మన్‌గా నియమింపబడిన భీమినేని వందనాదేవిని ఆమె స్వగృహంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఛైర్మన్‌కు వివరించారు. వివిధ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్‌గా ఉన్న జీపీఎఫ్ అమౌంట్‌ను ఉద్యోగి, కార్యదర్శి జాయింట్ అకౌంట్‌కు జమ చేయాలని, విద్యా అర్హత ఉన్న వారికి ఆఫీస్ సబార్డినేట్స్ నుంచి రికార్డ్ అసిస్టెంట్స్‌గా పదోన్నతి కల్పించాలని, రికార్డ్ అసిస్టెంట్ నుంచి గ్రేడ్-3 జిల్లా గ్రంథాలయాధికారులుగా పదోన్నతి కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులలో ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల విజయ్ కుమార్, మస్తాన్‌రావు, నాగిరెడ్డి, చిన్నపరెడ్డి, కనకదుర్గ, తాటి విజయకుమార్, పఠాన్ నజీరుద్దీన్ ఖాన్, సత్య శిరీష తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలన్నీ వెలిగేలా పర్యవేక్షణ వ్యవస్థ : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలన్నీవెలిగేలా విభాగాధిపతులు, సీనియర్ అధికారులతో పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ విధులు కేటాయించబడిన అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, నగరంలోని ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)ల పరిధి వారీగా వీధి దీపాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు సంబంధిత విభాగాధిపతులు, సీనియర్ అధికారులకు ప్రత్యేకంగా పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించామని తెలిపారు. వీధి దీపాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతతో విధులు నిర్వహించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు స్పష్టం చేశారు. పనిచేయని వీధి దీపాలను తక్షణమే మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట్ల కొత్త లైట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

17న ఏరియా పెన్షనర్స్ డే

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 17న పెన్షనర్స్ డే సందర్భంగా మంగళగిరి మండలం పరిషత్ ఆవరణలోని ఇందిరా కళామందిరంలో మంగళగిరి ఏరియా పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ మంగళగిరి శాఖ అధ్యక్షులు బాపనపల్లి వీరాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్ పితామహుడు డీఎస్ నకరా విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం కూడా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వింత గోపిరెడ్డి అధ్యక్షత వహించనున్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజ్యాంగంలో కనపడని సమస్యలకు సాహిత్యమే పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ధార్మిక ప్రాంగణంలో ఆదివారం ఉదయం 16వ సోమేపల్లి సాహితీ పురస్కారాల సభ జరిగింది. రమ్య భారతి సాహిత్య పత్రిక చలపక ప్రకాష్ శ్రీ వసిష్ఠల నిర్వహణలో జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథిగా ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృతిక అకాడమీ ఆర్‌డీ విల్సన్, సభాధ్యక్షులుగా గౌరవ సలహాదారు రమ్యభారతి వేముల హాజరత్తయ్య గుప్తా, ఆత్మీయ అతిథులుగా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం డాక్టర్ సి.భవాని దేవీ, ప్రముఖ కథకులు శ్రీకంఠస్ఫూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు. అధ్యక్షులు మాట్లాడుతూ మనలో అంతర్లీనినగా ఉన్న సాహిత్యాన్ని వెలికితీయడానికి ఒక వేదికను ఏర్పాటుచేసిన మహావ్యక్తి సోమేపల్లి అని, అదే బాటలో నడుస్తున్న కుమారుడు వశిష్ఠ సోమేపల్లి అన్నారు. అనంతరం కథల పోటీలలో విజేతలు ప్రథమ స్థాయి గెలుపు కథకు సింగరాజు శ్రీనివాసరావు, ద్వితీయ స్థాయి ఇకనైనా మారండి కథకు జి.రంగబాబుకు, తృతీయ స్థాయి కథ బేరం, బీఎస్‌కే కరీముల్లా నరసరావుపేట వారికి, ప్రోత్సాహక పురస్కారాలలో మార్పు రావాలి కథకు ఇంద్రగంటి నరసింహమూర్తి, సామాజిక నేరం కథకు సింహప్రసాద్‌కు, అమూల్య కథకు ఎం.వెంకటేశ్వరావులను పురస్కారాలతో అతిధులు వారిని ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిధి విల్సన్ మాట్లాడుతూ రాజ్యాంగంలో లేని ఎన్నో సమస్యలను పరిష్కరించటానికి అత్యుత్తమ మార్గం సాహిత్యమే అన్నారు. సాహిత్యంలో మానవతా విలువలు ఉన్నప్పుడు రాణిస్తుందన్నారు. అనేక సంఘటనల సమాహారమే సాహిత్యం అంటూ చరిత్ర సృష్టించగలిగిన వారు, భావితరాలకు చరిత్ర అందించే వారు సాహిత్యవేత్తలని అన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు పాపినేని శివశంకర్, రావెల సాంబశివరావు, సీహెచ్ సుశీలమ్మ, పెనుగొండ లక్ష్మీనారాయణ, శివప్రసాద్, తోటకూర వెంకట నారాయణ పాల్గొని పురస్కార గ్రహీతలను ఆశీర్వదించారు.

క్రీస్తు చూపిన బాటలో నడవాలి: దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్రీస్తు చూపిన సర్వ మానవ సమానత్వం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. స్థానిక శారదా కాలనీ 31వ లైన్‌లోని షెకీనా మినిస్ట్రీస్ చర్చి నందు దేగల యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ 100 మంది క్రైస్తవ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం దేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర రోజు క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమ, కరుణ కలిగి ఉండాలని కోరారు. క్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని, అందరూ దేవుడి ప్రేమతో మెలగాలన్నారు. క్రీస్తు లోక రక్షణ కోసం రక్తం చిందించారన్నారు. క్రీస్తు బోధనల్లో ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడడం, సహాయం చేయడం ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో జీవితం గడిపే విధంగా క్రీస్తు బోధనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ అన్వేష్ కుమార్, దేగల యూత్ జిమ్ సునీల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం కావాలి: ఎమ్మెల్యే గళ్లా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి 20వ డివిజన్ కమిటీ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే ప్రతిఒక్కరి ప్రధాన బాధ్యతగా ఉండాలని స్పష్టం చేశారు. గతంలో కమిటీలకు పరిమిత పాత్ర మాత్రమే ఉండేదని, ఇకపై మాత్రం ప్రతి కార్యకర్త, ప్రతి ఇంచార్జ్‌కు నిరంతర బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతి రోజు ప్రజల మధ్య ఉండే రాజకీయమే తమ లక్ష్యమని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో ప్రతిరోజూ 'పండగ వాతావరణం' కనిపించేలా పనిచేయాలన్నారు. 20వ డివిజన్‌లో గతంలో టీడీపీ జెండా ఎగరకపోయినా, రానున్న రోజుల్లో తప్పకుండా ఎగరాల్సిందేనని ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తులు కాదు, పార్టీ ముఖ్యం అన్నదే తమ సిద్ధాంతమని చెప్పారు. కార్యకర్తల సమస్యలు, సూచనలు తెలుసుకునేందుకు ప్రతి బుధవారం 'కార్యకర్తల రోజు'గా ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ప్రతి డివిజన్‌లో ప్రతి నెల తప్పనిసరిగా సమావేశం నిర్వహించాలని, అందులో ఐదు అంశాల అజెండాతో తీర్మానాలు చేసి తనకు సమర్పించాలని సూచించారు. ఈ ఐదు అంశాల్లో రెండు పూర్తిగా కార్యకర్తలకు సంబంధించినవై ఉండాలని, మిగతా మూడు డివిజన్ అభివృద్ధికి సంబంధించినవై ఉండాలని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నెల రోజుల గడువు ఇచ్చి, తదుపరి సమావేశంలో పురోగతిని సమీక్షిస్తామని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవం, యువత ఉత్సాహం రెండింటి సమన్వయమే చంద్రబాబు నాయుడు ఫార్ములా అని, అదే విధానాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్‌లు సమన్వయ బాధ్యత తీసుకుని, అంతర్గత సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తననే గర్వంగా భావించాలని, ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లి అనిల్, షేక్ ఇమ్రాన్, తన్నీరు కృష్ణ, రఫీ, రబ్బానీ, ఆదంసా, చెన్నం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధూళిపాళ్ల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పొన్నూరు శాసనసభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ జన్మదినం సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర స్థానిక నిర్మల్ హృదయ్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ధూళిపాళ్ళ నరేంద్ర తన రాజకీయ జీవితం ద్వారా రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఎంతటి సమస్య ఎదురైనా ధైర్యంగా పోరాడగలిగే సమర్థుడని కొనియాడారు. రైతు బాంధవుడు.. సంగం డెయిరీ ద్వారా పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. సంగం డెయిరీని రూ.2 వేల కోట్ల టర్నోవర్‌కి చేర్చిన ఘనత నరేంద్రదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి హనుమంతరావు, సుఖవాసి శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, పాసెం నవీన్, ఈరంటి వరప్రసాద్ బాబు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, బొల్లెద్దుల సుశీలరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పశ్చిమ టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. నేడు 20 మంది అర్హులైన పేదలకు మొత్తం రూ.31 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం రూ.4,93,15,239లను పేదలకు అందించి ఆదుకున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.

అనేక వ్యాధులకు మూలం జీర్ణాశయమే

డాక్టర్ సాయికృష్ణ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : మన శరీరంలో అనేక వ్యాధులకు మూలం జీర్ణాశయమేనని ప్రముఖ జీర్ణకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బి.సాయి కృష్ణ తెలిపారు. స్థానిక బ్రాడీపేటలోని ఎస్.హెచ్.ఓ సమావేశ మందిరంలో సర్వీస్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన 'జీర్ణాశయ వ్యాధులపై శాస్త్రీయ అవగాహన సభ- ఉచిత వైద్య సలహా శిబిరం'ఆదివారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి. సాయికృష్ణ మాట్లాడుతూ సమాజంలో నేడు చాలా మంది గుండె, మెదడు సంబంధ వ్యాధులపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారని, ఆ అవయవాల వ్యాధులకు కారణమవుతున్న జీర్ణాశయ వ్యాధులపై దృష్టి కేంద్రీకరించడం లేదన్నారు. మనం తీసుకునే ఆహారం, అలవాట్లపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గ్రహించలేకపోతున్నారని అన్నారు. నేడు మనం సహజ సిద్ధ ఆహారాన్ని తీసుకోవడం మాని... కృత్రిమ పద్ధతుల్లో తయారు చేసిన.. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం జరుగుతుందని, అంతేగాక ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా విచక్షణారహితంగా మందులు వాడటం జరుగుతోందన్నారు. వీటివల్ల జీర్ణాశయంలోని మంచిని కలుగజేసే బ్యాక్టీరియా నశించిపోయి వ్యాధుల కారక ప్రమాదకర బ్యాక్టీరియా పెరిగిపోతుందని అన్నారు. ఈ బ్యాక్టీరియా అనేక వ్యాధులకు కారణమవుతుందని, నెలల తరబడి శరీరంలో యాసిడ్‌ను తగ్గించే మందులు వాడటం ఏమాత్రం మంచిది కాదని హెచ్చరించారు. దీని వల్ల ఆహారం అరుగుదలలో అనేక మార్పులు వస్తాయన్నారు. జీర్ణాశయంలో యాసిడ్ తగ్గిపోవడం వల్ల అనేక ప్రమాదకర సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, మంచి బ్యాక్టీరియా నశించిపోవడం, హానికర బ్యాక్టీరియా పెరుగుదలకు కారణమవుతుందన్నారు. అందువల్లనే వైద్యుని సలహా లేకుండా ఎలాంటి మందులు వాడడం మంచిది కాదని, అలా వాడితే మన జీర్ణాశయమును మనమే పాడు చేసుకుని వ్యాధులను కొని తెచ్చుకున్నట్లు అవుతుందన్నారు. మద్యపానం చేసేవారిలో లివర్ వ్యాధులతో పాటు ప్యాంక్రియాటిక్ వ్యాధులు పెరిగిపోతున్నాయని, మనం తీసుకునే ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, మద్యపానం ధూమపానం వంటి దువ్యసనాలకు దూరంగా ఉండడం వల్ల మన శరీరంలోని ప్రతి అవయవాన్ని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంపు చైర్మన్ టి.ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ నేటి ప్రజలు ఆరోగ్యం పరిరక్షణపై తప్పక దృష్టి పెట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. వ్యాధుల నిర్ధారణకు, చికిత్సకు అయ్యే ఖర్చును సామాన్యులు భరించలేనంతగా పెరిగిపోయినందున ఆరోగ్య పరిరక్షణ చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ సేవ కుమార్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఎంత మంది ఆరోగ్యంగా ఉంటే అంతగా ఆ కుటుంబం అభివృద్ధి చెందవచ్చన్నారు. ప్రతి వ్యక్తికి ఆరోగ్యం ప్రధాన అంశం కావాలని, వ్యాధుల నిరోధంలో ప్రతి ఒక్కరూ శాస్త్రీయ అవగాహన కలిగి ఉండినపుడే అదే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి.నిర్మలరాణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేకల రామారావు, ఎన్. సాంబశివరావు, చావా శివాజీ, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

పోతినేనికి జవ్వాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాదల రమేష్ బాబు, యేళ్ళ శివరామయ్య, జాలాది సందీప్, బొర్రా శ్రీకాంత్, కొండూరు నరేంద్ర, మొగల్ లాలా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

బార్ల తెరుచుకుంటున్న బార్లు

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణంలో మందు బాబులకు కిక్కిచ్చేందుకు బార్లు తెల్లవారుజామునే బార్ల తెరుచుకుంటున్నాయి. సమయపాలన లేకుండా యదేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. మద్యం విక్రయాలతో పాటు బెల్ట్ షాపులు పట్టణంలో పుట్టగొడుగుల్లాగా వెలిశాయి. హోటల్స్‌లో టీ విక్రయిస్తున్నట్లు మద్యం విక్రయిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నివాస ప్రాంతం ఉన్న తాడేపల్లి పట్టణం, రూరల్ పరిధిలో, విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మకాలు ఏమిటని అడిగిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు

విశాలాంధ్ర- పెదకూరపాడు: పీపీపీ విధానంలో నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు భైరా పట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో నెం. 590తో పాటు గతంలో తీసుకొచ్చిన జీవోలు 107, 108లను రద్దు చేయాలని కోరారు. పిపిపి విధానం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్య దూరమవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు, ఉద్యోగ భద్రత, రిజర్వేషన్ హక్కులు దెబ్బతింటాయని ఆయన హెచ్చరించారు. నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డిసెంబర్ 18న రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించి, ప్రజలు, విద్యార్థులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

16న నియోజకవర్గ సీపీఐ కౌన్సిల్

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఈనెల 16వ తేదీన పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కౌన్సిల్ సమావేశం మండల పరిధిలోని 75 తాళ్లూరు చల్లపల్లి సిపిఐ కార్యాలయంలో కౌన్సిల మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్ జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి భైరా పట్నం రామకృష్ణ పాల్గొన్నట్లు నియోజవర్గ పరిధిలోని అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు, అమరావతి, పెదకూరపాడు సిపిఐ సమితి సభ్యులు హాజరుకావాలని తెలిపారు.

పోలీస్ కార్యాలయంలో నేటి పీజీఆర్ఎస్ రద్దు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అనివార్య కారణాల వల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దయినట్లు జిల్లా పోలీస్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

టిడ్కో గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి: సీపీఐ

విశాలాంధ్ర - వినుకొండ : టిడ్కో గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. స్థానిక శివయ్య భవనంలో ఆదివారం పట్టణ సహాయ కార్యదర్శి కొండ్రముట్ల సుభాని అధ్యక్షతన సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉలవలపూడి రాము మాట్లాడుతూ 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్రంలో టీడ్కో గృహాల నిర్మాణంలో భాగంలో వినుకొండ పట్టణంలో కూడా లబ్ధిదారులను ఎంపిక చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి లబ్ధిదారులు డబ్బులు విడ తలవారీగా డబ్బులు చెల్లించటం జరిగిందన్నారు. ప్రభుత్వం కూడా 60శాతం పైగా కట్టడాలను పూర్తి చేశారని తెలిపారు. అయితే 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుండి ఎన్నిసార్లు భారత కమ్యూనిస్టు పార్టీ లబ్ధిదారుల పక్షాన వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతుందని వెల్లడించారు. చిలకలూరిపేట, నరసరావుపేట అనేక ప్రాంతాల్లో టీడ్కో గృహాలు అందించడం జరిగిందని, లబ్ధిదారులు ఆ గృహాల్లో నివాసం ఉంటున్నారని, వెంటనే వినుకొండ పట్టణంలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సోమవారం ఉదయం వినుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కమిషనర్‌కి వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఉదయం 8 గంటలకు సిపిఐ కార్యాలయం వద్దకు లబ్ధిదారులు రావాలని, అనంతరం, మున్సిపాలిటీ కార్యాలయం వరకు కలిసి వెళ్దామని లబ్ధిదారులకు రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వినుకొండ పట్టణ సహాయ కార్యదర్శి సుభాని, సీపీఐ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, సీపీఐ సీనియర్ నాయకులు పటాన్ లాల్ ఖాన్, సీపీఐ నాయకులు మహంకాళి సుబ్బారావు, షేక్ కిషోర్, శావల్యాపురం మండలం కార్యదర్శి రాయబారం వందనం, వినుకొండ రూరల్ మండల కార్యదర్శి కొప్పరపు మల్లికార్జునరావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా ఆందోళనలు

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా ఈ నెల 18న ఆ కళాశాలల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం దాచేపల్లిలోని రోశయ్య కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన షేక్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కళాశాలల వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగు తాయన్నారు. పీపీపీ విధానం పేరిట వైద్య, విద్య విధానాల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, అదేవిధంగా ఈ నెల 18న చేపట్టే నిరసనలు, ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 10 వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేట్ కు అప్పగించే ఉద్దేశంతో 590 జీవోను సీఎం చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చినట్లు తెలిపారు. సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, నిరుపేద వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపే విధంగా ప్రభుత్వం వైఖరి ఉందన్నారు. పేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం కూడా అందని పరిస్థితికి ఈ విధానాలు తీసుకెళ్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో స్థిరమైన ఉద్యోగాలు కూడా నిరుద్యోగులకు అందకుండాపోతాయన్నారు. పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు తదితరులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రోశయ్య కాలనీలో నివసిస్తున్న వారందరికీ ఇళ్ళ స్థల పట్టాలు ఇవ్వాలని, కాలనీలో సమస్యల పరిష్కారంలో భాగంగా అభివృద్ధి చేయాలన్నారు. పార్టీ నేతలు పత్తిపాటి నాగరాజు, రేపూరి రామయ్య, షేక్ సుభానీ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

రూ.2.6 కోట్లతో అభివృద్ధి పనులు: జూలకంటి

విశాలాంధ్ర - రెంటచింతల: ఎన్ఆర్జీఎస్, జిల్లా పరిషత్ నిధులు దాదాపు రూ.2 కోట్ల, 60 లక్షల వ్యయంతో మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భూమిపూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రెంటాల గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించగా.., రెంటచింతల, రైలుపేటలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, జల్ జీవన్ మిషన్ ద్వారా నిర్మించనున్న రూ. 44 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ, వైఆర్ఎస్ స్కూల్ పక్కన బీసీ కాలనీలో మరో రూ.15 లక్షలతో నిర్మించిన మరో రోడ్డును ప్రారంభించారు. ఆ తరువాత మిట్టగుడిపాడు రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయగా.., జెట్టిపాలెం, మల్లవరం గ్రామాల్లో రూ.20 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన చేసి, ప్రారంభించారు. అనంతరం పశర్లపాడు గ్రామంలో రూ. 10 లక్షలు, తుమ్మకోట గ్రామంలో రూ. 15 లక్షలు, పాలువాయి గ్రామంలో రూ. 25 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. చివరగా పాలువాయి జంక్షన్ నందు జిల్లా పరిషత్ నిధులతో రూ. 60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ డ్రైన్లను ప్రారంభించి, శిలాఫలకాన్ని అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడ్కో గృహవాసులకు సకల సౌకర్యాలు: చైర్మన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: టిడ్కో గృహ సముదాయంలో లబ్ధిదారులకు సకల సౌకర్యాలు అందుబాటులో తెస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ రఫాని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మున్సిపాలిటీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని చైర్మన్ తెలిపారు. ముఖ్యంగా, టిడ్కో గృహాల్లో విద్యుత్ సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే అక్కడ బడి, గుడి, ఆసుపత్రి ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని ప్రకటించారు. ఇప్పటికే 500 గృహాలకు సంబంధించి బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించామని తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీన టిడ్కో గృహాల సముదాయంలో లబ్ధిదారులకు సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ పిలుపునిచ్చారు. లబ్ధిదారులు తమ గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందని చైర్మన్ రఫాని ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి తోట రాజా రమేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - దాచేపల్లి : కేసానపల్లిలోని గీతా గురుకులం ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ నుంచి ఆర్థో డాక్టర్ ప్రకాష్ రావు వచ్చి 50 మందికి పైగా రోగులను పరీక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబశివరావు మందులు ఇచ్చారు. ఉపాధ్యాయ బృందం శిబిరానికి సహాయ, సహకారాలు అందించారు.

17న పెన్షనర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మండల శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం ఈ నెల 17న నారాయణపురంలోని సీపీఐ కల్యాణ మండపంలో జరుగుతుందని శాఖ కార్యదర్శి, సీపీఐ సీనియరు నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు రాంపాటి రామయ్య హెూమియో క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కావున శాఖ సభ్యులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

మత్తు పదార్థాల సరఫరాపై ఆందోళన

విశాలాంధ్ర-తాడేపల్లి : జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండా మరీ ముఖ్యంగా గుంటూరు నగరంలో గంజాయితో పాటు మత్తు పదార్థాలు యదేచ్ఛగా సరఫరా కావడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ చెప్పారు. ఆదివారం తాడేపల్లి వచ్చిన ఆయన మేక అమరారెడ్డి భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. మత్తు పదార్థాలు సరఫరా, అమ్మకాలపై పోలీస్ అధికార యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసి విక్రయాలను అరికట్టాలని కోరారు. అమ్మకాలు సాగిస్తున్న వారందరినీ అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తుందని తెలిపారు. మాఫియా ఉచ్చులో పడ్డ యువతి యువకులను గుర్తించి, అలవాటు బారి నుంచి తప్పించేందుకు ప్రత్యేకమైన డ్రైవ్ నిర్వహించడంతోపాటు, కౌన్సిలింగ్ చికిత్స కేంద్రాలను నిర్వహించాలని కోరారు. సమావేశంలో జి.సుబ్బారెడ్డి, డి.కోదండరామయ్య పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత హత్య

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో మాచవరం గ్రామంలో కుటుంబ కలహాలతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. దీంతో వారి ఇరువురు పిల్లలు అనాథలైనారు. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన అల్లాడి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేష్‌కు మండలంలో మాచవరం గ్రామానికి చెందిన మహాలక్ష్మీ (24) వివాహం జరిగింది. వీరికి ఇరువురు పిల్లలు. వెంకటేష్ బేకరీ షాపులో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. సాఫీగా సాగుతున్న వారి సంసారంలో మనస్పర్థలు మొదలైనాయి. దీంతో మహాలక్ష్మీ తన భర్త, పిల్లలను వదిలి మాచవరంలో తన పుట్టింటికి వెళ్లిపోయింది.నెలలు గడుస్తున్నా భార్య తిరిగి కాపురానికి రాకపోవడంతో వెంకటేష్ మాచవరం గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టిన మహాలక్ష్మీ భర్త వద్దకు వచ్చేందుకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున మాచవరం గ్రామంలో గల తన భార్య మహాలక్ష్మీ వద్దకు వెళ్ళగా, ఇరువురు మధ్య గొడవ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన వెంకటేష్ తను ధరించిన స్వెట్టర్‌కు ఉన్న లేసుతో భార్య మహాలక్ష్మీ గొంతు కేసి నులిమి హత్య చేయగా, అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో తన భార్య మృతదేహాన్ని బైక్ మీద పెట్టుకుని నేరుగా సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు. పోలీసుల సూచనతో అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా, అక్కడ వైద్య సిబ్బంది పరీక్షించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైసీపీ ఉద్యమ ర్యాలీ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - వినుకొండ : పల్నాడు జిల్లా వైసీపీ కార్యాలయం నుంచి సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న మహా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలని ఆ పార్టీ పిఎసి మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వినుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు శాసనసభ్యులు మాట్లాడుతూ. పల్నాడు జిల్లా వ్యాప్తంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరై సోమవారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పెదకూరపాడు, వినుకొండ నియోజకవర్గాల పరిశీలకులు యెనుముల మురళీధర్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొని, ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడే ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గళమెత్తాలని నాయకులు పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎంపీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం : రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ప్రభుత్వం ద్వారా రూ.2.45 కోట్ల వ్యయంతో మేరీకపూడి నుంచి మునగపాడు గ్రామం వరకు 2.5 కిలోమీటర్లు దూరంలో నిర్మించిన ఆర్ అండ్ బీ తారు రోడ్డును, అలాగే గుండాలపాడులో నిర్మించిన సచివాలయాలు హెల్త్ సెంటర్‌లను ఎంపీ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమాలు గావించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రెండు గ్రామాల ప్రజలు పూల వర్షంతో ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, తాడికొండ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ బ్రహ్మయ్య, జనసేన ఇన్‌చార్జి విజయశేఖర్, మండల టీడీపీ అధ్యక్షులు మండవ నరసింహారావు, పార్టీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 729 / 2022 in OS. No. 352/2022
పిటీషన్ :
షేక్ జాని భాష ...పిటీషనర్/వాది
మరియు
షేక్ చింతపల్లి జానమ్మద్ అలియాస్ జానమ్మద్ యొక్క వారసులు 1) షేక్ జాన్ బి మరియు యితరులు ...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
To,
R3/D3:షేక్ జమీలా, W/o. సైదా, పొందుగల, డోర్.నెం.5-121,దాచేపల్లి(మం),పల్నాడుజిల్లా.
R4/D4:షేక్ మస్తాన్ బి,W/o.సైదా,పిన్నెల్లి,డోర్.నెం.3-111,మాచవరం(మం),పల్నాడు జిల్లా.
పై కోర్టులో పిటీషనర్/వాది మీపై దావా దాఖలుచేసి మీకు అనేక పర్యాయములు నోటీసులు మరియు సమన్లు పంపినను మీకు ముట్టియుండనందున శ్రీ కోర్టువారు సమన్లు మరియు నోటీసు నిమిత్తం ది.19-01-2026 నకు వాయిదా వేసినారు. కనుక మీరు వాయిదా తేదిన ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు అరోపణలు వున్నయెడల తెలుపుకొనగలరు. లేనిచో పరోక్షమున తీర్మానించగలరు.
దుగ్గరాజు అనంతరామయ్య,
పిటీషనర్/వాది తరుపు న్యాయవాది, గురజాల.

డైరెక్టర్లకు సత్కారం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఇటీవల పలు శాఖల్లో డైరెక్టర్లుగా నియమితులైన రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ గుద్దండి నాగేశ్వరరావు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవిని ఆదివారం సాయంత్రం తాడేపల్లి ప్రకాష్ నగర్ సెంటర్‌లో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.మహాలక్ష్మి, కె.మల్లేశ్వరరావు, బెజ్జం రామకృష్ణ, కొట్టె కిరణ్ శ్రీను, కె.కొటేష, కె.పసి, జి.అచ్చయ్య, అక్కల చెన్నయ్య, కె.కోటేశ్వరరావు, జిలగ అచ్చయ్య, ప్రసాద్, మన్నెం రవి తదితరులు పాల్గొన్నారు.

ఎముకలు, కీళ్ల వ్యాధి నివారణకు అధునాతన చికిత్సలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి ఆధునిక కాలంలో ఎముకలు, కీళ్ల వ్యాధి నివారణకు ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి.కృష్ణప్రవంత్ అన్నారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య సభలో డాక్టర్ కృష్ణప్రవంత్ ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆర్థోపెడిక్ విభాగంలో అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిన కారణంగా ఏవైనా ఇబ్బందులు వస్తే ఇంటికే పరిమితం అయ్యే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడున్న అధునాతన వైద్య సహాయంతో ఆర్థోపెడిక్ వ్యాధులు సమస్యలు త్వరితగతిన నయం చేసి మంచి జీవితాన్ని అందించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పెద్దవారిలో మూడు రకాల ఆర్థోపెడిక్ సమస్యలు వస్తాయని, మోకాలు అరుగుదల, వెన్ను సమస్యలు, ఆస్టియో పొరోసిస్ వీటిలో మోకాళ్ళ అరుగుదల నిర్ధారణ అయినంత మాత్రాన శస్త్ర చికిత్స చేసుకోవలసిన అవసరం లేదని, అరుగుదల వల్ల రోజువారి కార్యక్రమాలు చేసుకొనుటకు ఇబ్బంది కలిగినప్పుడు మాత్రమే శస్త్ర చికిత్సకు వెళ్లవలసిన అవసరం ఉందని తెలిపారు. మోకాళ్ళ అరుగుదల తొలి దశలో ఉన్నవారికి గానీ లేదా 50 సంవత్సరాలు లోపు వారిలో గానీ గుజ్జుబట్టే టాబ్లెట్ల వల్ల కొంత మేలు ఉంటుందని, కానీ 60 సంవత్సరములు దాటిన తర్వాత ఆ టాబ్లెట్ల వల్ల ఉపయోగం ఉండదన్నారు. వెల్లకిలా పడుకున్నప్పుడు మోకాళ్ళ కింద దిండు వేసుకోవడం, ఒక పక్కకు తిరిగి పడుకున్నప్పుడు రెండు కాళ్ల మధ్య దిండు వేసుకోవడం లాంటి చిన్నచిన్న చిట్కాల ద్వారా కార్టిలేజ్ దెబ్బతినకుండా ఉంటుందన్నారు. మనం కూర్చునే భంగిమ డిస్కులపై ఒత్తిడి కలగకుండా ఒకే భంగిమలో ఎక్కువ సమయం కూర్చోకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కొంతవరకు ఈ సమస్య రాకుండా నివారించవచ్చునన్నారు. మనం తీసుకునే ఆహారంలో క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పన్నీర్, కోడిగుడ్డు, నువ్వులు లాంటివి తీసుకోవాలని సూచించారు. స్విమ్మింగ్, సైక్లింగ్, వాకింగ్, జాగింగ్, ట్రేడ్‌మిల్ వంటి వ్యాయామాల వల్ల వెన్నుపూసకు, మోకాళ్ళకు సమస్య రాకుండా ఉంటుందన్నారు. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్ గా వ్యవహరించగా, రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు చంద్రశేఖరరావు, ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత మేనేజర్ ఫణి కుమార్, ఆదిత్య హాస్పిటల్ పిఆర్ఓలు నురుల్లా, షేక్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'డిజిటల్స్ హింసపై అవగాహన'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరు ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ (జీ.జీఎస్)ఆధ్వర్యంలో డిజిటల్ హింసకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్‌పర్సన్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమా సుల్తానా డిజిటల్ హింస నివారణ పద్ధతులు.. నివేదిక విధానాలను వివరించారు. డిజిటల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించడం, డిజిటల్ హింస సంఘటనలను వెంటనే నివేదించడం వంటి వాటిని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ అనిత డిజిటల్ హింసకు చెందిన వివిధ రకాల గురించి చర్చించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్.సజీల డిజిటల్ హింసపై నిరంతరం అవగాహన కల్పిస్తున్న వైద్యుల బృందాన్ని ఆమె అభినం దించారు. అవగాహన కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లతా మాధవి, డాక్టర్ అనిత, నర్సింగ్ విద్యార్థులు, హోప్‌విన్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

జీవీని కలిసిన డీఈఓ

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్నాడు జిల్లాని విద్యారంగంలో అగ్రగామిగా నిలపాలని, 10వ తరగతి ఫలితాలలో జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు భారీ మొత్తంలో నగదు బహుమతులు, సదర పాఠశాలలో కూడా మౌలిక సదుపాయాల విషయంలో భారీగా నిధులు సమకూరుస్తానని, ఈ విధంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని పలు సూచనలు చేశారు. డీఈఓ ప్రతిస్పందిస్తూ ఉపాధ్యాయులతో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి సూచనలు ప్రకారం పటిష్టమైన ప్రణాళిక ద్వారా ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట నాగేశ్వరావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు పోలవరపు మరియ రాజు, రాష్ట్ర సిపిఎస్ కన్వీనర్ గద్దె రామకోటేశ్వరరావు, ఎన్ టి ఏ సీనియర్ నాయకులు నెట్టెం రాజా చౌదరి, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, ఎన్ టి ఏ నరసరావుపేట మండల అధ్యక్షులు జె. ఆనంద్ కుమార్, బొల్లాపల్లి మండల కార్యదర్శి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

సుందరకాండ పారాయణం మానవాళికి సర్వశుభం

విశాలాంధ్ర- పెదకూరపాడు: సుందరకాండ పారాయణం మానవాళికి సర్వశుభమని చిర్రా విష్ణు వర్ధన్ రెడ్డి భాగవతార్ తెలిపారు. మండల పరిధిలోని 75త్యాళ్ళూరు గ్రామంలో శ్రీశ్రీఅవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో ఆదివారంసుందరకాండ పారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు చిర్రా విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీతామాత జాడ కనుగొని రమ్మని హనుమంతుని రాములవారు పంపడం,లంకలో అశోకవనము చేరి సీతమ్మను చూసి రామచంద్రుడు గూర్చి తెలపడం,తిరిగివచ్చి లంకాయానము గూర్చి రామచంద్రునికి సీతామాత క్షణమొకమొక యుగముగ గడుపుతున్నదని జాడతెలిపే దృశ్యకావ్యం సుందరకాండ అని తెలిపారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆలపించిన సుందరకాండ ఎమ్మెస్ రామారావు ఆలపించిన విధంగా గానరూప సుందరకాండ పారాయణ రామాయణ ఘట్టాలను వీక్షించిన అనుభూతి లభించిందని ఆశ్రమ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ,రామకృష్ణ, గుత్తికొం కవీశ్వరానంద స్వామి, రామకోటిరెడ్డి,పేర్ల శివ, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి సుబ్బారావు నాగేశ్వరరావు,భవనం జయరామిరెడ్డి తదితరులు కొనియాడారు. అనంతరం ఆశ్రమం కమిటీ నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను దృశ్యశాలలతో సత్కరించారు.

18న సీపీఐ ధర్నా జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల18న జరప తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు కోరారు. ఎస్టీయూ భవనంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ నేత నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థి సమస్యల మీద నిరంతర పోరాడుతున్న సంగం ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. పిడుగురాళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పిడుగురాళ్ల మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గారావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-క్రోసూరు: క్రోసూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం 2013-14 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. 2013 -14 వ సం.లో 10 వ తరగతి జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివి ఆయా ప్రాంతాల్లో స్థిరపడి వారు ఆదివారం జిల్లా పరిషత్ హైస్కూల్లో గెట్ టుగెదర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుగ్గి బాబురావు నాటి బ్యాచికి క్లాస్ టీచర్ గా పని చేశారు. నేడు సైన్స్ ఉపాధ్యాయినిగా పని చేయుచున్న బి తులసి సౌజన్య నాడు పిఎస్ టీచర్ గా పని చేశారు. విద్యార్థులు ఈ విషయాలను గుర్తు చేసుకుని, వారి, వారి పూర్వ జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా ఈ అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ముగించారు.

పది ఫలితాలు గర్వించేలా ఉండాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విద్యారంగ పురోగతిలో జిల్లా విద్యాధికారులు (డీఈవోలు) కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వ నిర్ణయాలు.. మంత్రి లోకేశ్ ఆలోచనల అమల్లో సమర్థత చూపాలని, మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పల్నాడు జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన రామారావు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో విద్యారంగ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా రామారావు ఉద్యోగ జీవితం, వృత్తిపరమైన వివరాలు తెలుసుకున్న ప్రత్తిపాటి ఆయనకు పలు సూచనలు చేశారు. జిల్లా విద్యార్థుల ప్రతిభ, సామర్థ్యాలు వెలికితీసి, విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడంలో కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో భోధనా ప్రమాణాలపై నిరంతర పర్యవేక్షణ, ఉపాధ్యాయుల పనితీరుపై సమీక్ష, విద్యార్థుల విద్యాప్రగతిపై సునిశిత దృష్టి పెట్టి ఈ విద్యా సంవత్సరంలో జిల్లా ఉత్తమఫలితాలు సాధించేలా చూడాలని, ముఖ్యంగా చిలకలూరిపేట విద్యావ్యవస్థను జిల్లాలో ఉన్నత స్థానంలో నిలపాలని ప్రత్తిపాటి కొత్త డీఈవోకు సూచించారు. త్వరలో ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా, రాష్ట్రం గర్వించే స్థాయిలో నిలిచేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి చెప్పారు. విద్యతో పాటు.. విద్యార్థులకు నచ్చిన వివిధ అంశాల్లో వారు తమ ప్రతిభ చూపేలా, జాతీయ స్థాయిలోపేరు ప్రఖ్యాతులు పొందేలా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత, ఉపాధ్యాయులు.. విద్యాశాఖాధికారులదేనని తెలిపారు.

ఆవులవారపాలెంలో ప్రజల వద్దకు ప్రవీణ్

విశాలాంధ్ర-క్రోసూరు: ప్రజల వద్దకు ప్రవీణ్, 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్రోసూరు మండలం ఆవులవారపాలెం గ్రామంలోని సచివాలయం వద్ద జరుగుతుందని క్రోసూరు మండల టీడీపీ అధ్యక్షులు మొగల్ జాను తెలిపారు.ఆవులవారపాలెం గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఏ గ్రామంలో కార్యక్రమం జరిగితే ఆ గ్రామ నాయకులు వరకు మాత్రమే కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఏదైనా పనిమీద ఎమ్మెల్యే ను కలవాలనుకునే నియోజకవర్గం లోని ఇతర గ్రామాల నాయకులు కార్యక్రమం జరిగే గ్రామంలో మధ్యాహ్నం 2 - 3 గంటల సమయం మధ్య కలవాలని సూచించారు.

ఎస్ఐగా లోకేశ్వరరావు

విశాలాంధ్ర-రొంపిచర్ల: ఎస్ఐగా లోకేశ్వరరావు ఆదివారం నియమితులయ్యారు. శావల్యాపురం ఎస్ఐగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో ఇక్కడ రానున్నారు. ఇక్కడ ఇన్‌ఛార్జ్ ఎస్ఐగా పనిచేసిన హరిబాబు నరసరావుపేట టుటౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళారు. కొద్ది రోజుల్లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తం

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి పెదకళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మూడు స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని పెద్దకళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీరామ్ సాయి తెలిపారు ఆదివారం మండల కేంద్రమైన మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రావి దుర్గావాణి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ శాఖల గురించి వివరించారు ప్రధానంగా వైద్య శాఖ గురించి డాక్టర్ శ్రీరామ్ సాయి మాట్లాడుతూ మండలంలో మూడు పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని మందులు ఇచ్చామని ఇబ్బందులు ఏమీ లేవని బాగానే ఉన్నారని తెలిపారు రక్త పరీక్షలు మచిలీపట్నంలో చేపించామని తెలిపారు ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఇది అంటూ వ్యాధి కాదని పురుగు కొడితే వస్తుందని తెలిపారు జ్వరంతో బాధపడే వాళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని తెలిపారు గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. శరీరంపై నల్ల మచ్చ కనిపించిన జ్వరం వచ్చినట్లు అయితే అది స్క్రబ్ టైఫస్ నిర్ధారించుకోవచ్చని తెలిపారు. అలాగే పెద్ద కల్లేపల్లి పీహెచ్సీ పరిధిలో రెండు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు కు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు వెంకటాపురం మరియు పెద్దప్రోలు గ్రామాలలో ఈ ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించేందుకు నిధులు మంజూరు కాగా స్థల సమస్య పరిష్కారం కాలేదు అన్నారు రెవెన్యూ వాళ్లు స్థలం అప్పగించితే ఉప కేంద్రాలు నిర్మిస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదివారం మంగళవారంలో మోపిదేవి బైపాస్ మీదగా నడుపుతున్నారని దీనితో ముసలి ముతక ఇబ్బందులు పడుతున్నారని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులు దాదాపు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తుందని లేదంటే ఆటో వాళ్ళకు 50 రూపాయలు ఇచ్చి ఎక్కి వెళ్లాల్సి వస్తుందని పలువురు సర్పంచులు ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు అలాకాకుండా బస్టాండ్ వరకు బస్సులు నడపాలని కోరారు. ఆదివారం మండల పరిషత్తు సమావేశం పెట్టడంతో సమావేశానికి నాలుగు శాఖల అధికారులు గైహాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి, వైస్ ఎంపీపీలు నడకుదుటి జననీ కుమారి, కడవకొల్లు సీతారామాంజనేయులు, సూపర్నెంట్ పాండురంగారావు, మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సద్గుణరావుకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాజ శివారు కళాయిగుంటలో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ సభ్యుడు మోదుగుమూడి సద్గుణరావును ఎమ్మెల్యే కుమార్ రాజా శనివారం రాత్రి పరామర్శించి కుటుంబ సభ్యులతో కొంతసేపు గడిపి సద్గుణరావు ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా సద్గుణరావును సీపీఐ కృష్ణాజిల్లా సహాయకార్యదర్శిఅడ్డాడ ప్రసాదు బాబు, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు పరామర్శించారు.

వంగవీటి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్థానిక వలందపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగ విగ్రహాన్ని రంగ కుమార్తె ఆశాకిరణ్ ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆశాకిరణ్ నగరంలో ఉన్న ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు, కుల సంఘ నాయకులు, మచిలీపట్నం డిప్యూటీ మేయర్ శీలం భారతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాజ గ్రామంలో శనివారం రాత్రి పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులువర్లకుమార్ రాజా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు తో కలసి బాధితులకు ముఖ్యమంత్రిసహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. చిట్టిబొమ్మ దశరథ రామయ్యకు రూ.40 వేల చెక్కును చందోలుకోటేశ్వరరావుకు రూ.20,254 చెక్కును వారి ఇండ్లవద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతా నారాయణరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వంతెన మరమ్మతులు పూర్తి:సజ్జా

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని దోసపాడు- పాములపాడు మధ్య జొన్నపాడు కాలవపై వంతెన ఇటీవల కూలిపోయిన విషయం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకెళ్లిన అతి త్వరలో తాత్కాలికంగా తూములు పెట్టి దారి మార్గమునకు సుగమం చేసినట్లు టీడీపి సీనియర్ నేత సజ్జా శివకుమార్ ఆదివారం అన్నారు. పామర్రు ఎమ్మెల్యే చొరవతో అతి త్వరలో ప్రభుత్వ నిధులు వెచ్చించి పూర్తిస్థాయిలో పక్కాగా వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వంతెన నిర్మించడం ద్వారా పాములపాడు, రావులపాడు, దూళ్ల గూడెం గ్రామాల విద్యార్థులు దోసపాడు ఉన్నత పాఠశాలకు, అలాగే ఆయా గ్రామాల ప్రజలు దోసపాడు రైల్వే స్టేషన్ కి వెళ్లటానికి, రైతులు దోసపాడు రైస్ మిల్ కు ధాన్యం రవాణా చేయడానికి, రైతులు పొలాలకు వెళ్ళటానికి రావడానికి ఎంతో ఉపయోగమని సజ్జా వివరించారు.

ఆలయాల్లో 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర -పమిడిముక్కల: మంటాడలోని శ్రీ అలివేలు మంగమ్మ పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఇ.ఓ.ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.కాగ విష్ణుమూర్తి ఉన్న దేవాలయాలలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తారని ఆలయాధికారులు తెలిపారు

వాసవీక్లబ్ వైద్యశిబిరాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఉచిత నేత్ర పరీక్షా శిబిరంలో డాక్టర్ మోహనరావు 69మంది రోగులను పరీక్షించి 27 మం దికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి 15, 16 తేదీల్లో విజయవాడ అమరావతి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నారు. అమరావతి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వేణుచే రెటీనోపతి వైద్యశిబిరాన్ని నిర్వహించి బీపీ, షుగరు వ్యాధితో బాధపడుతున్న 49మందికి కంటి నరముల బలహీనతలు పరీక్షించారు. వాసవీక్లబ్ కార్యదర్శి గోళ్ల వెంకటరత్నం, కోశాధికారి జూపూడి కిరణ్, జ్యోతి, వరదా రాజశేఖర్, యండూరి లక్ష్మీప్రసాద్, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావు, మలిశెట్టి చెంచురామ ఎలు, రాధాకృష్ణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో డీడీలు గల్లంతు?

-ముగ్గురు కమిషనర్లు ఇద్దరు సిబ్బందికి చార్జ్ మెమొలు - కొనసాగుతున్న విచారణ

-అదృశ్యమైన డీడీలు - ఆందోళనలో టిడ్కో లబ్ధిదారులు

విశాలాంధ్ర, ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కు ఇద్దరు కమిషనర్లు వేరువేరుగా నివేదిక సమర్పించి పొంతనలేని నివేదికలతో లోకాయుక్తను తప్పుదోవ పట్టించినందుకు గాను పలువురు మున్సిపల్ మాజీ కమిషనర్లకు మున్సిపల్ శాఖ మెమొలు జారీ చేసినట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త యుఎఫ్ఆర్‌టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉయ్యూరు మున్సిపాలిటీలో టిడ్కో లబ్ధిదారుల డీడీల గల్లంతుపై నలుగురు కమిషనర్లపై ఛార్జ్‌మెమొలు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ మెమోవోలు జారీ చేసినట్లు తెలిపారు. వేలాది రూపాయలకు సంబంధించిన లబ్ధిదారులు సమర్పించిన డీడీలు విషయంలో మున్సిపల్ కమిషనర్లు వేరువేరు నివేదిక ఇవ్వడం ఆ నివేదికలు ఆయా బ్యాంకు శాఖల నివేదికలకు సరి చూపకపోవడం వివాదాస్పదమైందని పేర్కొన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఏడు సంవత్సరాల క్రితం టిడ్కో ఇళ్ల కోసం ఉయ్యూరు పట్టణానికి చెందిన లబ్దిదారుల కట్టిన డీడీలు గల్లంతైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో ఈ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉయ్యూరు మున్సిపాలిటీ ముగ్గురు పూర్వ కమిషనర్లు, ఒక మేనేజర్, ఒక సీనియర్ అసిస్టెంట్‌కు మున్సిపాలిటీ ముఖ్య కార్యదర్శి.ఎస్.సురేష్‌కుమార్ ఛార్జ్ మోమోలను జారీ చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ జీవో ఆర్.టి.నెం.81, 82, 83, 85, 87లను జారీ చేసిందని. కమిషనర్లు సి.హెచ్.సత్యన్నారాయణ, టి. రామ్‌కుమార్, బి.వి.ఎస్. శేఖరరావు, మేనేజర్ శేషఫణి, సీనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వరరావులపై ఛార్జ్ మోమోలు జారీ అయ్యాయని పేర్కొన్నారు. జంపాన శ్రీనివాసగౌడ్ ఫిర్యాదు మేరకు రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తి పి.లక్ష్మణరెడ్డికి 2020లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి నివేదిక సమర్పించిన మీదట, టిడ్కో ఇళ్ల నిమిత్తం లబ్ధిదారులు కట్టిన డీడీలు గల్లంతైన దృష్ట్యా ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఛార్జ్ మోమోలు జారీ చేశారని తెలిపారు. విచారణలో ఉన్న అధికారుల ఉద్యోగులు ప్రస్తుతం సి.హెచ్.సత్యన్నారాయణ, సాలూరు మున్సిపాలిటీలో కమీషనర్‌గా, తణుకు మున్సిపాలిటీలో టి.రామ్‌కుమార్ కమీషనర్‌గా, ఎర్రగుంట మున్సిపాలిటీలో ఇంచార్జ్ కమిషనర్‌గా శేష ఫణి విధులు నిర్వహిస్తున్నారు. కమిషనర్ వి.వి.ఎస్ శేఖరరావు ఉద్యోగ విరమణ చేసి సీనియర్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వరరావు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో విధులు నిర్వహించారు. కాగా ఈకేసును లోకాయుక్త న్యాయమూర్తి పి.రజని విచారణ చేస్తున్నారని వివరించారు.

ముగిసిన పైడమ్మతల్లి జాతర

విశాలాంధ్ర-పెడన : పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఆదివారం తో ఘనంగా ముగిసాయి. కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా వారసురాలు వంగవీటి ఆశా కిరణ్ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఏవో గోవాడ వెంకటకృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు వంగవీటి ఆశా కిరణ్ ని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. శిడి బొమ్మల ఊరేగింపు కోలాహలంగా జరిగింది. డప్పు తీన్మార్, వాయిద్యాలు, హుషారైన పాటలతో సాగిన ఈ ఊరేగింపు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.1989-90 బ్యాచ్ భట్ల. జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా శిడి బొమ్మను ఊరేగించారు. 11వ రోజు ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో పోటెత్తింది. ఈవో వెంకటకృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం ఆలయంలో అమ్మవారిని ఉయ్యాల సేవ నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. సీఐ కె నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో పెడన ఎస్సై గంట్ల. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్సవ ప్రాంగణంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీనియర్ జర్నలిస్ట్ దుగ్గిరాల ప్రభాకర్ మృతి

దుగ్గిరాల ప్రభాకర్ ఫైల్

విశాలాంధ్ర-గుడివాడ : సిటీ కేబుల్ ప్రభాకర్‌గా వివిధ వర్గాలకు ఆయన సుపరిచితులు, సీనియర్ జర్నలిస్ట్ దుగ్గిరాల ప్రభాకర్ (65),ఆదివారం ఉదయం మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో విజయవాడలోని ఆసుపత్రిలో ప్రభాకర్ చికిత్స చేయించుకుంటున్నారు. ఈ క్రమంలో చికిత్స చేయించుకుంటూ ఆసుపత్రిలోనే మరణించారు. స్థానిక జగన్నాధపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన రోడ్డులోని ఆయన స్వగృహంలో ప్రభాకర్ మృతదేహానికి జర్నలిస్టులు, పట్టణ ప్రముఖులు, ఇంత రాజకీయ పార్టీల నాయకులు నివాళులు అర్పించారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. సుదీర్ఘకాలం సిటీ కేబుల్ ఛానల్‌లో పనిచేయడంతో సిటీ కేబుల్ ప్రభాకర్‌గా ఆయన పేరు నిలిచిపోయింది. ఆయన అకాల మృతికి పాత్రికేయ సంఘాల నాయకులు గూడపాటి రాజు, అబ్దుల్ జెబివుల్ల, చాత్రగడ్డ విజయ్, పాత శ్యామ్, మాగంటి వెంకటేశ్వరరావు, మన్నే మహంతి ముఖర్జీ, వీర్ల శ్రీరామ్ యాదవ్, మత్తి శ్రీకాంత్, తదితర నేతలు ప్రగాఢ సంతాపం తెలిపారు.

అథ్లెటిక్స్‌లో నాగమల్లేశ్వరరావు పతకాలు

విశాలాంధ్ర - చల్లపల్లి : ఏడవ ఏపీ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో 40-45 ఏళ్ల విభాగం లో కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామానికి చెందిన మురాల నాగమల్లేశ్వరరావు బంగారు పతకం కైవసం చేసుకున్నారు. మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన పోటీల్లో ఐదు కిలోమీటర్ల పరుగుపందెం విభాగం, 1500 మీటర్ల పరుగు విభాగంలో బంగారు పతకాలు సాధించగా, 110 హర్డిల్స్ విభాగంలో వెండి పతకం సాధించి సతా చాటారు. విశాఖపట్నంలో హెడ్కానిస్టేబుల్గా పనిచేస్తున్న నాగమల్లేశ్వరరావు ఆ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వక్కలగడ్డ గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరరావు బంగారు పతకాలు సాధించటం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు.

నేషనల్ రోలర్, హాకీ, స్కేటింగ్‌లో డా॥ కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 5, 14 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించిన 63వ నేషనల్ రోలర్, హాకీ, స్కేటింగ్ పోటీలలో డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారని స్కూల్ ప్రిన్సిపల్ ఎం.సత్యారామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతిలు తెలిపారు. ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులోని గౌతమ్ స్కూల్‌లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో పి.కారుణ్య, వి.చేతనకృష్ణ, బి.ప్రవర్షిణిరామరాజ్, బహుమతి సాధించినట్లు తెలిపారు.

ముగిసిన నృత్య శిక్షణ తరగతులు

విశాలాంధ్ర, కూచిపూడి : నాట్యక్షేత్రమైన కూచిపూడి లోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, డాక్టర్ వేదాంత వెంకట దుర్గా భవానిల ఆధ్వర్యంలో శుక్రవారం నుంచిమూడురోజులుగా కూచిపూడి నృత్యంలో నిర్వహించిన"నృత్య శిక్షణా తరగతులు"ఆదివారంతో ముగిశాయి. ఈ శిక్షణ తరగతులలో మోహన కళ్యాణి రాగంలో ఆదితాళంలో రామలింగ శాస్త్రి కొరియోగ్రఫీలో రూపొందించిన "సంగీత సామ్రాజ్య సంచారిణి", కూచిపూడి ప్రార్థన "అంబా పరాకు-దేవీ పరాకు", కూచిపూడి చరిత్ర-పరిక్రమణ"సిద్ధాంతంలపై శిక్షణ నిర్వహించారు. సంగీత శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని నిర్వహించారు. ముగింపు సందర్భంగా తాము అభ్యసించిన అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముగించే ముగింపు సభలో రెండు తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి తరలి వచ్చి శిక్షణ పొందిన 50 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. చక్రవర్తుల పవన్ కుమార్ (రాజమండ్రి), నిహారిక చౌదరి (హైదరాబాద్) ల సౌజన్యంతో నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు సభలో ఏఎంసీ చైర్మన్ దోనెపూడిశివరామయ్య, కూచిపూడి రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు కొండవీటి అమరబాలేశ్వరరావు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలకమండలి ఉపాధ్యక్షులు పసుమర్తి నారాయణమూర్తి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావునాట్యా చార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ వేదాంతం పార్థసారథి అతిథులుగా పాల్గొన్నారు.

సుశిక్షణలో భువనశ్రీ కూచిపూడి నాట్య అరంగేట్రం

విశాలాంధ్ర-విజయవాడ : ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార స్వీకర్త, ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు గురు చింతా రవి బాలకృష్ణ సుశిక్షణలో గోళ్ళ భువనశ్రీ కూచిపూడి నాట్యారంగేట్రం ఆమెకు నాట్యంపై శ్రద్ధ, భక్తి, కృషి గోచరమవుతూ సాగింది. ఆదివారం సాయంత్రం ఘంటసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై నాట్య అరంగేట్రం జరిగింది. పసితనలో పాటలకు, పలు శబ్దాలకు లయాత్మకంగా భువనశ్రీ వేస్తున్న బుడిబుడి అడుగులను చూసి ముచ్చటపడి శాస్త్రీయ నాట్యం నేర్పిస్తే మంచి నర్తకి అవ్వవచ్చునని భావించి ఆమె తల్లిదండ్రులు గోళ్ళ శివ ప్రసాద్, గోళ్ళ శిరీషలు నాట్యాచార్యులు చింత రవి బాలకృష? దగ్గర నేర్పించగా పూర్తిస్థాయిలో ప్రదర్శన నిచ్చే స్థాయికి భువనశ్రీ పట్టుదలతో చేసిన కృషి ఫలించి గురు, తల్లిదండ్రుల ఆశీస్సులతో జరిగిన అరంగేట్రం ఆహూతుల అభినందనలందుకుంది. చింతా రవి బాలక్రిష? నృత్య దర్శకత్వం వహించి నట్టువాంగం చేయగా నేపథ్య సహకారం చిముడూరి సుధాశ్రీనివాస్ గానం చేశారు. మృదంగంతో పసుమర్తి హరినాథశాస్త్రి, వయోలిన్ తో పాలపర్తి ఆంజనేయులు, వేణువుతో ఎస్ కుమార్ బాబు నిండుగా సహకరించారు. భువనశ్రీ అరంగేట్రం నాటరాగంలో గణపతి స్తుతితో ప్రారంభమై వరుసగా అన్నమయ్య సంకీర్తన, క్షేత్రయ్య పదం, శివ స్తుతి, బృందావన సారంగ థిల్లాన అంశాలను పూర్తిస్థాయిలో లయకనుగుణంగా నర్తిస్తూ భావాన్ని చక్కగా అభినయిస్తూ ఆహూతుల కరతాళ ధ్వనులందుకుంది.

నాట్యాచార్యులకు సత్కారాలు...

భారతీయ సంస్కృతిలో గురువులను సత్కరించుకోవడం ఒక సదాచారం. ఆ క్రమంలో అదే వేదికపై యస్ కె ఖలీల్, దేవరకొండ నాగసాయి, రమణి సిద్ధి, ఇందిరా పరుశురాం నాట్య గురువులను పుష్పమాలాంకృతులను చేసి నూతన వస్త్రాలతో భక్తితో సత్కరించారు.

17 నుంచి శ్రీఅచలేశ్వర మందిర కుంభాభిషేకం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం పాగోలులోని శ్రీకైవల్యశ్రమ చలాచల భోదోపదేశ మందిర ప్రాంగణంలో ప్రతిష్టితమైన శ్రీకమలాత్మికా సహిత అచలేశ్వర స్వామి మందిర కుంభాభిషేకానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీఅచలేశ్వర మందిర పైభాగంలో శివలింగాకారంలో శిఖరాన్ని నిర్మించి అడుగుభాగంలో చుట్టూ కమలం ఆకారంలో సుందర నిర్మాణం చేపట్టారు. మందిరంపై ముందు భాగంలో శ్రీసదాశివమూర్తిని ప్రతిష్టించనున్నారు. ఈనెల 17వ తేదీ బుధవారం నుంచీ కుంభాభిషేక పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు గురువారం విఘ్నేశ్వరపూజ, గురుదర్శనం, గోపూజతో కార్యక్రమాలు ప్రారంభమై యాగశాల ప్రవేశం, రుద్ర పారాయణం, జలాధివాసం, క్షీరాధివాసం, హెూమాలు, సదాశివమూర్తి ఊరేగింపు, గురువారం మూలవిరాట్టుకు అభిషేకాలు, ధాన్యాధివాసము, హెూమాలు, మూర్తి ఊరేగింపు, పుష్పాధివాసం, 19వ తేదీ శుక్రవారం జ్యేష్ట నక్షత్రయుక్త మకర లగ్నమ నందు ఉదయం గం.10:05లకు సదాశివమూర్తి ప్రతిష్టా కార్యక్రమం, కుంభలగ్నమందు గం.11.05 లకు శిఖర స్వామివారికి కుంభాభిషేకము, తదుపరి అభిజిత్ లగ్నమందు శ్రీకమలాత్మిక సహిత అచలేశ్వర స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించనున్నారు.యాగశాల నిర్మాణం, కుంభాభిషేకం చేసేందుకు మందిరంపైకి భక్తులు వెళ్లేందుకు వీలుగా బాదులతో మెట్లు ఏర్పాటుచేయటం తదితర పనులు చేపడుతున్నారు. కుంభాభిషేకానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు ఆలయ ట్రస్టీ మేకా బంగారుబాబు తెలిపారు. భక్తులు కుంభాభిషేక మహెూత్సవంలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా బంగారుబాబు విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర, కూచిపూడి : ఈనెల 16వ తేదీ నుంచి 2026వసంవత్సరంజనవరి 14 వ తారీకు వరకు నెలరోజులపాటు నిర్వహించేధరుర్మాస వేడుకలకు గ్రామాలలో వైష్ణవాలయాలు ముస్తాబవుతున్నాయి. కూచిపూడి నాట్యాచార్యుల ఆరాధ్యదైవమైనశ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాలస్వామి మందిరంలో నిర్వాహకుల ఆధ్వర్యంలో నెల రోజులు పాటు జరిగే వేడుకలకు మందిరం ముస్తాబయింది. అర్చకుల పర్యవేక్షణలో ప్రతిరోజు ఉదయం 4:30 గంటల నుంచి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. అలాగే తిరుప్పావై పాశురాలపారాయణ, భగవద్గీత పారాయణ నిర్వహిస్తారు. ఈనెల 30వ తారీఖు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనంజనవరి13వ తారీఖున భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కల్యాణం గ్రామసభ వేడుకలు నిర్వహిస్తారు. మొవ్వ మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పెదముత్తేవిమముక్షుజన మహా పీఠాధిపతిశ్రీముత్తెవి గౌర కృష్ణ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీపతి స్వామి దేవాలయంలో, శ్రీకృష్ణాశ్రమంలో సాంప్రదాయ పద్ధతిలో పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తారు.అలాగే కూచిపూడి,పెదపూడిలలోని రామాలయాలలో, బార్లపూడి, భట్లపెనుమర్రు, పెడసనగల్లు, చినముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, వేములమడ, మొవ్వ, కొండవరం, గూడపాడు లలోని వైష్ణవ దేవాలయాలలో ఈ వేడుకలు నిర్వహించనున్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పొన్నాడ మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాలను కోరుతున్నామని అందుకు అన్ని రాజకీయ పక్షాలు సానుకూలంగా స్పందిస్తున్నా ఇంతవరకు తమ హామీ నెరవేరలేదన్నారు.దేశంలో 18 రాష్ట్రాలు,మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులను ఎస్సీలుగా గుర్తించారని మిగిలిన రాష్ట్రాల్లో బీసీలుగా గుర్తిస్తున్నారు అన్నారు.అందులో మన రాష్ట్రం కూడా ఒకటి దీనిపై అనేక పోరాటాలు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం,గతంలో చంద్రబాబు హయాంలో రజకులను ఎస్సీలుగా జాబితాలో చేరిస్తామని చెప్పారని, బిజెపి ఇతర అన్ని రాజకీయపక్షాలు సానుకూలంగా ఉన్నట్లు ప్రకటించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాటానికి కట్టుబడి ఉందని గతంలో తెలంగాణ మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. మున్సిపాలిటీ,పంచాయితీ కాంప్లెక్స్ లో తక్కువ ధరకు షాపులను రజక వృత్తిదారులు కేటాయించాలన్నారు రజకుల కులం పేరుతో దూషించరాదని ప్రభుత్వం విడుదల చేసిన జివో 38 సమగ్ర జీవోగా రూపొందించాలన్నారు. రజక వృత్తిదారులకు 250 యూనిట్లు ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు.గతంలో కేటాయించిన చెరువులు,దోబీ ఘాట్లాపై రజకులకే పూర్తి హక్కులు ఉండాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దోబీ ఘాట్లు దురాక్రమ కాకుండా ఆపాలన్నారు.రజక కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని దోబీ ఘాట్లకు నిధులు కేటాయించాలి, ప్రతి మండలం,జిల్లా స్థాయిలోనూ రజకుల కొరకు కమ్యూనిటీ హాల్ లో నిర్మించాలన్నారు రజకుల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ పొన్నగల్లు కమ్మన్న కోశాధికారి గుర్రం సుబ్బన్న,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.